





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 269 | ది. 3-1-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 269 | Date : 3-1-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# పల్లెపండగ 2.0లో అభివృద్ధి పనులకు రూ. 6,700కోట్లు

**● గ్రామాల్లో 8వేల కిలోమీటర్ల రహదారులు ● 25వేల మినీ గోకులాలు...58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు ● రూ.1,005 కోట్లతో గిరిజన గ్రామాలకు రహదారులు: ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడి**

**అమరావతి,జనవరి 2 (వార్తాప్రభ) :** పల్లెపండగ 1.0 ద్వారా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రహదారుల పనులు పూర్తిచేశామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 22,500 మినీ గోకులాలు, 15 వేలకు పైగా నీటితొట్టెలు, లక్షకు పైగా నీటికుంటల పనులు చేపట్టామని ఆయన వివరించారు. పల్లెపండగ 2.0లో రూ.6,700 కోట్లతో 53,382 అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 8వేల కిలోమీటర్ల మేర రోడ్లు, మరో 25వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సాస్కి పథకం ద్వారా కేంద్రప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులు సమకూర్చిందని గురువారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. "పీఎం జన్మాన్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పాటు రాష్ట్రప్రభుత్వ సహకారంతో 635 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అడవితల్లి బాటతో కొండలపై ఉన్న గిరిజన గ్రామాలకు రోడ్లు వచ్చాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో రూ.7,910 కోట్లతో ఐదు ప్రాజెక్టుల పనులు చేపట్టాం. 2027 నాటికి వీటిని పూర్తిచేయాలన్నది లక్ష్యం. వచ్చే 30 ఏళ్లలో 1.20 కోట్ల మందికి దాహార్తి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జలజీవన్ మిషన్కు పొట్టి శ్రీరాములు పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశాం అని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**ఎకో, టెంపుల్ పర్యాటకం అభివృద్ధికి చర్యలు..** ఏడు జిల్లాల్లో ఉన్న 28 స్వచ్ఛరథాల సంఖ్యను మరింత పెంచనున్నాం. వీటిద్వారా



ఇప్పటివరకు 2 లక్షల కిలోలకు పైగా పొడివ్యర్థాలు సేకరించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తితో పాటు పదివేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభించాం. రికార్డుస్థాయిలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇప్పించి దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిచాం. గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యాటక, దేవాదాయశాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం.తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయఅభివృద్ధిలో భాగంగా తితిదే సహకారంతో రూ.35.19కోట్లతో దీక్షవిరమణ మండపం, 96 గదుల సత్రంనిర్మాణాలకు ఈ నెల 3న శంకుస్థాపన చేయనున్నాం అని పవన్ కల్యాణ్ వివరించారు.

## ఉద్యోగుల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది..

# అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి..



**హైదరాబాద్,జనవరి 2 (వార్తాప్రభ) :** అసెంబ్లీ వేదికగా మూసీ ప్రళనపై సుధీర్ఘ ప్రసంగం తర్వాత ఉద్యోగుల సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడారు. మెడికల్, సప్లమెంటరీ శాలరీ పెండింగ్ బిల్స్ మొత్తం క్లియర్ చేశామని చెప్పుకొచ్చారు. ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి గత ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంచిందన్నారు. అంతేకాదు ఉద్యోగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని దారిలో పెడుతున్నాము. త్వరగా ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఉదయం శాసన పరిషత్తులో సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం వివరంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వివిధ అవసరాల కోసం తీసుకున్న ఈఎంఐల కు ప్రతినెలా మొదటి తేదీన చెల్లించకపోతే బ్యాంకులు వారి ఖాతాలు డిఫాల్ట్ జాబితాలో చేరుస్తాయి.గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 18వ తారీఖున కూడా జీతాలు ఇచ్చిన పరిస్థితి ఉంది. దాంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మా ప్రభుత్వం వచ్చాక ఆలోచన చేసి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపామన్నారు. ఉద్యోగులు మాలో భాగస్వాములుగా భావించి మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతినెలా ఒకటవ తేదీన ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లించకుండా రిటైర్మెంట్ వయోపరిమితిని మూడేళ్లుగా గత ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం విక్రమార్క అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచకపోయి ఉంటే వాస్తవంగా 2021 నుంచి 2023 మధ్య 26,854 మంది పదవి విరమణ పొందాలి కానీ ఓయోపరిమితి పెంపుతో కేవలం 6,354 మంది మాత్రమే రిటైర్ అయ్యారని ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నవారు. ఆనాడు వాస్తవాలు తెలియక కొంతమంది పాలాభిషేకాలు చేశారని అన్నారు. 2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం మాకు వివిధ రకాల బకాయిల కింద రూ.43,154 కోట్లు బిల్స్ పెండింగ్ లో పెట్టి వెళ్లిపోయిందన్నారు. ఇందులో కేవలం ఉద్యోగుల బకాయిలే రూ. 4,575 కోట్లు ఉన్నాయి ఈ విషయాన్ని ఆర్థిక శ్వేత పత్రంలో సైతం వివరించామన్నారు. మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ బెనిఫిట్స్ రూ. 1,752 కోట్ల రూపాయలు చెల్లించాము ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ. 6 వేల 244 కోట్లు ఉన్నాయి. ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల ఇబ్బంది లేకుండా చెల్లిస్తూ వెళ్తున్నట్టు చెప్పుకొచ్చారు. ప్రతినెల అదనంగా ఉద్యోగుల బకాయిలను క్లియర్ చేసేందుకు రూ. 700 కోట్లకు తక్కువ కాకుండా విడుదల చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం కనీసం ఒకటవ తేదీన జీతాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు సకాలంలో చెల్లింపులు చేయలేక విష వలయంలో చిక్కుకొనిపోయారని మేము రాగానే వారితో మాట్లాడి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు. ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా చెల్లిస్తున్నామన్నారు. మెడికల్ బిల్లులు పెండింగ్ లో పెట్టడం అమానవీయ అంశంగా మా ప్రభుత్వం భావించి ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్నరూ. 200 కోట్ల పైన మెడికల్ బిల్లులు మొత్తాన్ని క్లియర్ చేశామన్నారు. ఇక నుంచి ఏ నెలకు ఆ నెల మెడికల్ బిల్లులు క్లియర్ చేస్తామని తెలిపారు. ఇక సప్లిమెంటరీ శాలరీ ల విషయానికొస్తే రూ. 560 కోట్లు బకాయిలు మొత్తం చెల్లించాము. ఇక నుంచి సప్లమెంటరీ శాలరీ బకాయిలు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామని డివిడి సీఎం తెలిపారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన హెల్త్ స్కీమును వారే డిజైన్ చేసుకొని రావాలని చెప్పామన్నారు.

# ఏపీ నెంబర్ వన్ అంటూ ఫోర్బ్స్ కథనం

**● ఫోర్బ్స్ ఇండియా నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్ ● ఇదే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటూ ట్వీట్ ● దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం ● ఎఫ్ వై 26లో 25.3 శాతం వాటాతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ● తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్**



**అమరావతి,జనవరి 2 (వార్తాప్రభ) :** ప్రతిష్ఠాత్మక బిజినెస్ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా ప్రచురించిన ఓ కథనంపై ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పోటీ పడటం లేదని, అందరినీ అధిగమించి ముందుకు దూసుకెళుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని ఫోర్బ్స్ ఇండియా తన నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఓ కథనం వెలువరించింది.

**ఆ కథనం ప్రకారం...** పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిపాదిత పెట్టుబడులలో ఏకంగా 25.3 వాటాను కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పెట్టుబడుల స్వీకరణలో ఒడిశా (13.1 ), మహారాష్ట్ర (12.8 ) వంటి పారిశ్రామిక రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఏపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. భారతదేశ పారిశ్రామిక, పెట్టుబడుల గమనంలో కీలక మార్పు చోటుచేసుకుంటోందని, వృద్ధి ఇప్పుడు తూర్పు, దక్షిణ రాష్ట్రాల వైపు మళ్లుతోందని ఈ నివేదిక సూచిస్తోంది. నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు ప్రతిపాదనకు వచ్చాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 11.5 అధికం. ఇందులో సింహభాగం, అంటే 51.2 పెట్టుబడులు కేవలం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ మూడింటిలోనూ ఏపీ తిరుగులేని ఆధిపత్యంతో మొదటి స్థానంలో నిలవడం విశేషం.

**లోకేశ్ ఏమన్నారంటే...!** ఈ అద్భుతమైన విజయంపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ॥ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతరులను అందుకోవడం లేదు, వారిని దాటి ముందుకు దూసుకుపోతోంది. స్థిరమైన సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, పెట్టుబడిదారులకు స్పష్టమైన భరోసా ఇవ్వడం వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైంది. పారదర్శకమైన విధానాలతో కూడిన వాతావరణాన్ని సృష్టించడం, పరిశ్రమలకు పెద్దపీట వేయడం, చెప్పిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపైనే మా ప్రభుత్వం దృష్టి సారించింది॥ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతులలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలపై భారీగా దృష్టి పెట్టడమే ఈ విజయానికి కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ముఖ్యంగా ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్, ఇంధన, డిజిటల్ రంగాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడం కలిసొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ప్రభుత్వం నిరంతరం జరుపుతున్న చర్చలు, స్థిరమైన విధానాలు, వేగవంతమైన పాలన కారణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల రంగాలలో భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. వచ్చే ప్రతి పెట్టుబడి క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలి. పెట్టుబడిదారులతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తాం॥ అని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ ప్రదర్శనతో, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక కీలక చోదకశక్తిగా, పోటీతత్వ పాలనకు ఒక ప్రమాణికంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ 2 గడువు పొడిగించిన కేంద్రం

**● ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ ● ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ ● సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం ● గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం ● పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం**



**న్యూ ఢిల్లీ,జనవరి 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.




జి.కొండూరు, మైలవరం మండలాల్లో

## వీధి కుక్కలు స్వైర విహారం

● గ్రామాలలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలు ● కుక్కల దాడిలో గాయపడి ఆస్పత్రి పాలవుతున్నవారెందరో..

- 8లో

## రేపు కొండగట్టుకు పవన్ కళ్యాణ్ రాక

**హైదరాబాద్, జనవరి 2 (వార్తాప్రభ) ::** రేపు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సందర్శించనున్నారు. టీటీడీ నిధులు రూ.35.19 కోట్లతో ఆలయ అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేయనున్నారు. సత్రం, దీ విరమణ మండపాల నిర్మాణాలకు ఈ నిధులు వినియోగించనున్నారు. దీంతో భక్తులకు సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

# బండారు అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలు

**● సత్యాన్వేషణ పుస్తకావిష్కరణ సభలో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్**



**విజయవాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్ బండారు రాధాకృష్ణ అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలు అని అవనిగడ్డ శాసన సభ్యుడు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బందరురోడ్డులోని సర్వోత్తమ భవన్ లో శుక్రవారం బండారు రాధాకృష్ణ రచించిన సత్యాన్వేషణ వ్యాసాల సంపుటిని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పాత్రికేయులకు ప్రశ్నించే గుణం ఉ ండాలన్నారు. రాధాకృష్ణ ప్రశ్నించే పాత్రికేయునిగా సమాజాన్ని పరిశీలించేవారని గుర్తుచేశారు. ఆరు దశాబ్దాల అనుభవమున్న ఆయన జర్నలిస్టు అనుభవాలను పుస్తకంగా తీసుకువస్తే రేపటి తరానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి ప్రజాస్వామ్యం- ధనస్వామ్యంగా మారిపోవడాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. విశ్రాంత ఆధ్యాపకుడు డాక్టర్ 50 వ్యాసాలను ఎంపిక చేసి సత్యాన్వేషణ పేరుతో వ్యాసాలుగా ప్రచురించినట్లు తెలిపారు. నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ- వ్యక్తిగత ప్రయోజనాల కోసం రచనలు చేస్తున్న రచయితలున్న నేటి తరుణంలో ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనం ఆశించకుండా సమాజ పునరుద్ధరణ కోసం, వ్యవస్థలో మార్పుకోసం రాధాకృష్ణ రచనలు చేశారన్నారు. రచయిత బండారు రాధాకృష్ణ తనకు ప్రేరణ కలిగించిన అంశాలను వివరించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు. ఆకాశవాణి దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు గుత్తికొండ కొండలరావు, సీనియర్ పాత్రికేయుడు టీవీ సుబ్బయ్య, సర్వోత్తమ గ్రంథాలయం నిర్వాహకురాలు రావి శారద పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు స్వీయ కవితాగానం చేశారు. నాదెళ్ళ ఉమాదేవి ప్రదర్శించిన వీణవాదన శ్రావ్యంగా సాగింది. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతన్యవంతమైన బెజవాడ బార్ అసోసియేషన్ ను తప్పక సందర్శిస్తా..

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ



**విజయవాడ లీగల్,జనవరి 2 (వార్తాప్రభ) :** బి.బి.ఏ. నాయకులు బెజవాడ న్యాయవాదుల సంఘ, అధ్యక్షులు ఎ కె బాష, మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది చిత్తరువు జగదీష్ , గవర్నింగ్ బాడీ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజ్యలక్ష్మి పెండెం, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన జస్టిస్ పమిడి ఘంటం నరసింహ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, బెజవాడ న్యాయవాదుల సంఘం తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు , తెలియజేశారు. అదేవిధంగా రిఫరెన్స్ సమయంలో ఉదయం నుంచి సాయంత్రానికి మార్చడం వలన లోవర్ కోర్టులలో ఉండే న్యాయవాదులు ఇబ్బంది పడుతున్నారని, సర్క్యులర్ నెంబర్ 10/25 ను రద్దు చేయమని కోరారు. బెజవాడ న్యాయవాదుల సంఘం యొక్క ఘన చరిత్రను గౌరవనీయులైన శ్రీ జస్టిస్ పమిడి ఘంటం శ్రీనరసింహ గారికి అధ్యక్షుల వారి వివరిస్తూ గతంలో ఆంధ్ర ప్రదేశ్ తొలి అసెంబ్లీ స్పీకర్ న అయ్యదేవర కాళేశ్వరరావు కూడా బెజవాడ బార్ సభ్యులేనన్నారు. స్వతంత్ర పోరాటం నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో మానవ హక్కులు కాపాడటం కోసం బెజవాడ న్యాయవాదుల సంఘం నిరంతరం పోరాడుతుందని అధ్యక్షులు వారి వివరించగా దానికి న్యాయమూర్తి స్పందిస్తూ అంత చైతన్యం కలిగిన బెజవాడ బార్ అసోసియేషన్ కు తప్పకుండా విచ్చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా అధ్యక్షులవారు గౌరవనీయులైన శ్రీ జస్టిస్ పమిడి ఘంటం శ్రీనరసింహ గారికి బెజవాడ న్యాయవాదులు అందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## గుంటూరు శివా గ్రీన్ వ్యాలీ లో అంబరాన్ని తాకిన నూతన సంవత్సర సంబురాలు

-సిల్వెస్టర్ కు ఘన సత్కారం



**గుంటూరు,జనవరి 2 (వార్తాప్రభ) :** గుంటూరు నగరంలోని అతి పెద్ద కాలనీల్లో ఒకటైన గోరంట్లలోని శివా గ్రీన్ వ్యాలీ లో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకాయి. తొలుత మిమిక్రీ స్టార్ సిల్వెస్టర్ చే మిమిక్రీ, వెంట్రిలాక్విజం బొమ్మతో చిన్నారులచే మాట్లాడించటం జరిగింది. తదుపరి ఆవుల రాము బృందం చే సంగీత కార్యక్రమాలు, కాలనీ బాల బాలికలతో నృత్య కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కందుల యుగంధర్, కార్యదర్శి సోదా శివరాం, ఉపాధ్యక్షులు రమణమూర్తి, సంయుక్త కార్యదర్శి నరసింహ స్వామి, కాలనీ పెద్దలు గుంజుపల్లి భాస్కర్ తో పాటు సిల్వెస్టర్ కు అత్యంత సన్నిహితులైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, తూములూరి రాజేంద్రప్రసాద్ లు సిల్వెస్టర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. దాదాపు 11 వేల కార్యక్రమాలను నిర్వహించిన సిల్వెస్టర్ ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు తో సత్కరిస్తే ఆ కళనే గౌరవించినట్లు కాగలదంటూ వక్తలు ప్రస్తావించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వెలుగు సీసీ ఆడపడుచులు



**విస్సన్నపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక ఎంపీడీవో సిహెచ్ చిన్నరాట్నాలుకు వెలుగు సీసీ ఆడపడుచులు మల్లేశ్వరి,కృష్ణ కుమారి, కృష్ణవేణి తదితరులు స్వీట్ బాక్స్ తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్దతు తెలిపిన ఏపీ ఎన్ జిఓ విస్సన్నపేట తాలూకా యూనిట్



**విస్సన్నపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** పశ్చిమ కృష్ణ ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు పోటీకి నామినేషన్ వేయుచున్న డి సత్యనారాయణ రెడ్డి, బి రమేష్ ప్యానల్ కు విస్సన్నపేట తాలూకా యూనిట్ మద్దతు తెలియజేస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు కె రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఫణి కుమార్,కోశాధికారి సిహెచ్ చిన్నరాట్నాలు, ఏవో ప్రసాద్, జయరాజు రమణ, మాధవ వారికి మద్దతుగా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరించారు.

## రీ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రథమ పౌరురాలు

-సాధుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రిసర్వే కార్యక్రమంలో భాగంగా మొదటి సర్వే నంబర్ లో ప్రప్రథమంగా జరుగుతున్న కార్యక్రమంలో విస్సన్నపేట గ్రామ తొలి పౌరురాలు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కె లక్ష్మీ కళ్యాణి, రీసర్వే డిటి భాస్కర్, సర్వేయర్ శంకరరావు, ఆర్ ఐ సుజాత కూటమి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నర్సాపురం గ్రామంలో కూడా ప్రారంభించారు.

## పంచాయతీ సెక్రటరీ రజనీకి సన్మానం



**పోలిశెట్టిపాడు (ఏ. కొండూరు రూరల్),జనవరి 2 (వార్తాప్రభ) :** దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని పోలిశెట్టి పాడు గ్రామ సచివాలయం పంచాయతీ సెక్రటరీ సి హెచ్. రజనీకి ఎల్టా ప్రతినిధి యం. రాం ప్రదీప్ శుక్రవారం మధ్యాహ్నం శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. చిట్టి బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



**కాకినాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి నాలుగో స్థానంలో నిలిచినట్లు ఆదిత్య డిగ్రీ,పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. యూనివర్శిటీ ఇంటర్ కాలేజియేట్ కమ్ యూనివర్శిటీ టీమ్ ఎంపిక ట్రైల్స్ పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ లో జరిగాయి. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి ఎఫ్ ఎస్ ఐ ప్రథమ సంవత్సరం చదువుతున్న కె.ఎస్.కె.చైతన్య రెడ్డి, ఎస్.ఎస్.ఎస్.ఎస్.శ్రీనివాస్ రెడ్డి జి.దుర్గా ధనుష్, సిహెచ్.సాయి శంకర్, ఎస్.కె.అహ్మద్ రజా ఎన్.జి.ఎన్.ఉమా మహేశ్వర రావు విద్యార్థుల బృందం పాల్గొని నాలుగవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆనందానికి, శారీరక దారుఢ్యానికి ఉపయోగపడతాయని ఆదిత్య డిగ్రీ కళాశాలలలో చదువుతో పాటు సాంస్కృతిక క్రీడా అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. నాలుగో స్థానంలో నిలిచి పతకం సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు కె కిరణ్ అభినందించారు.

## తాళ్లూరి షణ్ముఖ ప్రియ ఉన్నత విద్యకు కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చేయూత

**హనుమాన్ జంక్షన్,జనవరి 2 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తిరువూరు కి చెందిన తాళ్లూరి షణ్ముఖ ప్రియకు 30,336 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ తిరువూరుకు చెందిన తాళ్లూరి షణ్ముఖ ప్రియ తండ్రి ఆకాలమరణంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా సమితికి విజ్ఞప్తి చేయగా నేడు సమితి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలియజేశారు. గత 5 సంవత్సరాలుగా కోటి రూపాయలు నిరుపేద విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం, ప్రకృతి వైపరీత్యాలలో బాధితులకు సహాయం అందించినట్లు తెలియచేశారు. సేవ ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని తమ లక్ష్యం కాదని. కేవలం నిరుపేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే సంస్థ ను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సంస్థ ద్వారా



భవిష్యత్తులో మరింత మంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కులమతాలకు అతీతంగా బాధితులకు చేయూతనివ్వటంలో సమితి ముందుంటుందని ఆయన అన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**పెనుగంచిప్రోలు, జనవరి 2 (వార్తాప్రభ) :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుగంచిప్రోలు మండల శాఖ 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను మండల విద్యాశాఖ అధికారి డి రవీందర్ శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షురాలు ఎన్ భారతి , ప్రధాన కార్యదర్శి చాగర్ల రామారావు , యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా రాష్ట్ర కౌన్సిలర్ పి లీల , గౌరవ అధ్యక్షులు పాము నాగేశ్వరరావు , కోశాధికారి మంగినేని రామకృష్ణ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎలగందు కిషోర్ , బి వెంకటేశ్వర నాయక్, చెవుగాని శ్రీనివాసరావు , జిల్లా కౌన్సిలర్ బయ్యారపు సుబ్బారావు , ఉపాధ్యక్షులు జామా మోహన్ రావు , నల్లపునేని సుబ్రమణ్య స్వామి , బి లింగయ్య , బేతనపూడి నవకోటి, లావణ్య , సాయి, గాయత్రి , టి అనూష తదితరులు పాల్గొన్నారు. అనంతరం పి లీల సౌజన్యంతో మండలం లోని ప్రతి ఉపాధ్యాయునికి సుమారు 3000 రూపాయలు విలువ కలిగిన సి ఎల్ పుస్తకాలను కూడా ఆవిష్కరించి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ పీ లీలా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల యొక్క పెండింగ్ లోఉన్న ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని, పి ఆర్ సి చైర్మన్ ని నియమించి ఐ ఆర్ ను విడుదల చేయాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై కార్పొరేట్ హాస్పిటల్లో ఇన్సూరెన్స్ తరహా వైద్య సౌకర్యాలు ఉద్యోగులకు కల్పించాలని, మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉంచిన సరెండర్ లీవ్ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సర్పవరంలో పైపులైన్ లీకేజీతో పంటలు మునక ప్రజాదర్బార్‌లో రైతుల అర్జీ

**కాకినాడ రూరల్,జనవరి 2 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలోని సర్పవరం రైల్వే స్టేషన్ సమీపంలో పైపులైన్ లీకేజీ కారణంగా తమ పంట పోలాలు నీట మునిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని అర్జీ సమర్పించారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్‌లో అర్జీ పెట్టుకుంటే సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో తాము ఇక్కడికి వచ్చామని రైతులు తెలిపారు. తమ సమస్యను కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణ్ మూర్తికి వివరించామని చెప్పారు. ఆయన సానుకూలంగా స్పందించి కాకినాడ రూరల్ ఎంపిడీవోతో పాటు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారని రైతులు వెల్లడించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌చార్జి మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ప్రజలలో నమ్మకం కలిగించే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 37వ వారం ప్రజా దర్బార్‌లో దివ్యాంగుల ఫించన్, రైతుల పంట ముంపు సమస్య,సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం వంటి పలు అంశాలపై అర్జీలు అందాయని,వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరించే దిశగా



చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టి బలిజ కార్పోరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవు వెంకన్న,సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, జున్నూరు బాబ్జీ, కామాడి దశరథ్, సిరియాల కొండబాబు, డీఆర్యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్, చీకట్ల వెంకటేష్,బంగారు రాజు గౌరీ శంకర్, ఐటీడీపీ పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెడన శ్రీ వాసవీ క్షేత్రంలో సంధ్య గొబ్బభోగిపళ్ళు కార్యక్రమం



**పెడన,జనవరి 2 (వార్తాప్రభ) :** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారి నేతృత్వంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు ఆర్యవైశ్య బాల బాలికలకు సంధ్య గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది బాల బాలికలతో శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల నిధీర్ కు వేసిన కృష్ణుడు వేషం పలువురును ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ళు పోసి పలు ఆటలు పాటలు నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న 100 మంది మహిళలకు శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారు తీర్థ ప్రసాదములతో పాటు సెనగలు పళ్ళు పసుపు కుంకుమ తాంబూలం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవాజ మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ కార్యవర్గ సభ్యులు జల్లూరి శిరీష కేతేపల్లి చంద్రకళ కొల్లిపర స్వర్ణ లేఖ దేసు లక్ష్మి శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత ఆలపాటి లక్ష్మి గౌరవ అధ్యక్షురాలు కొమ్మురి సుధారాణి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ కోశాధికారి కొమ్మూరి సుమన తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో దారుణం..

### ఊరి చెరువులో నలబై రోజుల పసికందు మృతదేహం.

**మోపిదేవి,అవనిగడ్డ,జనవరి 2 (వార్తాప్రభ) :** మోపిదేవి మండలం వెంకటాపురంలో దారుణం చోటుచేసుకుంది.గ్రామ చెరువులో నలబై రోజుల వయసు గల పసిపాప మృతదేహాన్ని శుక్రవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో దారుణం వెలుగులోకి వచ్చింది.చెరువులో పసిపాప మృతదేహం ఉందన్న విషయం దావాణంలా వ్యాప్తి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేపింది.స్థానికులు అందించిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ లు మృతదేహాన్ని వెలికి తీయించి పంచనామా అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతదేహాన్ని చెరువులో పడేశారా ? లేక మరేదైనా కారణం ఉందా అనే విషయాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## వైసీపీ కి గుడ్ బై చెప్పి జనసేనలోచేరిన మారయ్య



**పెడన,జనవరి 2 (వార్తాప్రభ) :** బుద్ధాలపాలెం వైసీపీ నాయకుడు జొన్నల మారయ్య వైసీపీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పార్టీ కార్యాలయంలో బుద్ధాలపాలెం గ్రామ జనసేన పార్టీ ఇంచార్జ్ పిఎసిఎస్ చైర్మన్ కొక్కు లక్ష్మణరావు నాయకత్వంలో స్థానిక వైసిపి నాయకుడు మారయ్య డీసీఎంఎస్ చైర్మన్ జనసేన ఇంచార్జ బండి రామకృష్ణ సమక్షంలో పార్టీ లో చేరారు. రామకృష్ణ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. రామకృష్ణ మాట్లాడుతూ మారయ్య రాకతో బుద్ధాల పాలెంలో జనసేన పార్టీ మరింత బలపడిందని అన్నారు బుద్ధాలపాలెం ఇంచార్జ పిఎసిఎస్ చైర్మన్ కొక్కులక్ష్మణ తో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బుద్ధాలపాలెం జన సైనికులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు గడ్డం రాజు బుద్ధాలపాలెం మాజీ పి ఎసిఎస్ చైర్మన్ వాలిశెట్టి నాగేంద్రం కొక్కు శ్యామలరావు కొఠారి వాకలరావు కొక్కు వెంకటరామయ్య కొక్కు లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు

## జన్మభూమిపై అడుగుపెట్టే వారికి క్లీన్ సంక్రాంతి కార్యక్రమంతో ఆహ్వానం పలుకుదాం

- ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు



**విసన్నపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో క్లీన్ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని సర్వాంగ సుందరంగా చేయి చేయి కలిపి సమిష్టిగా ముందడుగు వేద్దామని ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కే పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జిల్లా కలెక్టర్ ల సంయుక్త ఆదేశాలతో ప్రతి ఒక్కరం క్లీన్ సంక్రాంతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదామన్నారు. దేశ విదేశాల నుండి సంక్రాంతి సంబరాలు చేసుకునేందుకు జన్మభూమికి వచ్చే వారికి సర్ప్రైజ్ ఇచ్చే విధంగా మన మండలాన్ని నైనానందకారంగా నభూతో నా భవిష్యతి అన్న చందంగా మశీన మన గ్రామాల రూపురేఖలను మార్చుదామని అందరూ కలిసి రావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈవో హరికృష్ణ కుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోతులు బాబోయ్ కోతులు



**విస్సన్నపేట,జనవరి 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో వెయ్యికి పైగా కోతులు ఉన్నాయని వాటిని కట్టడి చేయాలని సమాచార హక్కు చట్ట ప్రతినిధి బోట్ల శివ సత్యనారాయణ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. పిల్లలను వృద్ధులను పూల తోటలు తమ ఇంట పెరిగే జంతువుల పైన దాడులు చేస్తున్న వానరాలను నివారించాలని ఎంపీడీవో చిన్నరాట్నాలు కు ఫిర్యాదు చేశారు.

## ఏడెం వెంకటేశ్వర్లు కు నివాళ్లులు అర్పించిన టీడీపీ నేతలు చింతల,వాసిరెడ్డి



**పెనుగంచిప్రోలు, జనవరి 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ బి. సి నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ లో కొనసాగు తున్న ఏడెం. వెంకటే శ్వర్లు ( 63) అనారోగ్యం తో శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్, అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బేనర్జీ, ముళ్లపాడు సోసైటీ అధ్యక్షులు ఉమ్మి నేని పుల్ల య్య బాబు. నల్లపునేని కొండ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల రవికుమార్, ముళ్లపాటి ప్రసాద్ బొడ్డు శ్రీ ధర్,ముళ్లగిరి రాంబాబు.షేక్ రఫి.. తదితరులు మృత దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించి వారి కుంబానికి సంతాపం సానుభూతి తెలియజేశారు..

## విజయవంతంగా ముగిసిన ఏడవ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**నూజివీడు,జనవరి 2 (వార్తాప్రభ) :** నూజివీడు బోరవంచ గ్రామంలో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, నూజివీడు క్యాంపస్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ఏడవ రోజు ప్రత్యేక శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఉదయం 10 గంటలకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీవీ లక్ష్మణరావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి. లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమక్షంలో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఎన్ఎస్ఎస్ గీతంతో కార్యక్రమాలు ప్రారంభమై, శిబిరంపై స్థానిక గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించింది. గ్రామాభివృద్ధికి తమ వంతు సేవ అందించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణరావు మరియు వాలంటీర్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను అర్జీయుకేటీ నూజివీడు డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. లక్ష్మణరావు ప్రశంసిస్తూ, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్ల సేవా నిబద్ధత అభినందనీయమని తెలిపారు. రావిచర్ల గ్రామంలో అర్జీయుకేటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో ఏడవ రోజు ప్రత్యేక శిబిరం కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ప్రభాత సమావేశంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ



నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్యదేవ్ పాల్గొని వాలంటీర్లకు ప్రోత్సాహం అందించారు. ర్యాలీ ద్వారా గ్రామస్థులకు సామాజిక బాధ్యత, పరిశుభ్రత, ప్రజా అవగాహన అంశాలపై సందేశాలు అందించబడగా, గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాలను అర్జీయుకేటీ నూజివీడు డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. లక్ష్మణరావు అభినందిస్తూ, వాలంటీర్ల సేవలను కొనియాడారు.

# నూతన సంవత్సరంలో కొంగొత్త ఆశయాలతో ముందుకెళ్లండి.

● మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్.



**జవహర్ నగర్, జనవరి 2: (వార్తా ప్రభ)**కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆశయాలతో ముందుకెళ్లాలని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి తన నివాసానికి వచ్చిన జవహర్ నగర్ నాయకులతో మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొంగొత్త ఆశయాలతో ముందుకెళ్లాలని జవహర్ నగర్ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేయాలని పార్టీని బలోపితం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. జవహర్ నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే ఆశయంతో పనిచేస్తున్నామని జవహర్ నగర్ సర్వతోముఖాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో జవహర్ నగర్ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తుందని జోష్యం చెప్పారు. గరీబోళ్లకు నివాసమైన జవహర్ నగర్ ను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు, జవహర్ నగర్ మాజీ మేయర్ కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, డిఎస్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొల్ల పద్మారావు, రమేష్, సదానందం, కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పార్కులో పచ్చదనం ఉట్టిపడేలా చర్యలు తీసుకుంటా

డిసి చాముండేశ్వరి.



**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**పార్కులకు వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం తలపించేలా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటి కమీషనర్ చాముండేశ్వరి పేర్కొన్నారు.శుక్రవారం వివేకానందనగర్ డివిజన్, హైదర్నగర్ డివిజన్ల పరిధిలోని పార్కులను స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వాకర్స్, వివినగర్లోని సీనియర్ సిటిజన్ పార్కులో చెట్లు కాలనీ ఏర్పడినప్పుడు నాటిన మొక్కలు నేడు అవి భారీ వృలుగా మారి కూలిపోయే పరిస్థితికి వచ్చాయి. పార్కులోని గడ్డిలో పిచ్చిమొక్కలు పెరిగి దోమలకు ఆవాసంగా మారాయని, పార్కు మైదానం ఎగుడు,దిగుడుగా ఉండటంతో ఇబ్బందికరంగా ఉందని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.అదే విధంగా సీనియర్ సిటిజన్స్ పార్కులో సేద దీరటానికి ప్రస్తుతం ఉన్న సమయం కంటే ఎక్కువ సమయాన్ని పెంచి పార్కులో సేదదీరేందుకు సహకరించాలని కోరారు. పార్కు అభివృద్ధితో పాటు పార్కు పచ్చదనం ఉట్టిపడేలా చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ కుమార్,వాకర్స్ భాస్కరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎన్ రాజు, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# శిల్పారామం లో ఆలరించిన జానపద, కరగం కావడి నృత్యాలు





**శేరిలింగంపల్లి,జనవరి 2 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం యు ఎస్ నుండి విచ్చేసిన పూజ మంగళంపల్లి కూచిపూడి నృత్య ప్రదర్శన,సాహితి అజ్జరపు శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన,ఉమా మహేశ్వరి షిహాస్య బృందం కూచిపూడి మరియు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ పంపించిన జానపద నృత్యం తమిళనాడు నుండి విచ్చేసిన రాజన్ బృందం కరాగం కావడి నృత్యాలను ప్రదర్శించి మెప్పించారు.

# గబ్బు భరించాల్సిందే(నా)!!

● సింగరేణి క్వార్టర్ల లైన్లలో మురుగునీరు ● జిఎం కార్యాలయానికి కూత వేటు దూరంలో నిత్య సమస్య ● పట్టింపు లేని అధికార యంత్రాంగం ● చోద్యం చూస్తున్న ఏసీ రూముల సార్లు తిష్ట వేస్తున్న ఈగలు, దోమలు ● అనారోగ్యం బారిన పడుతున్న కార్మిక కుటుంబాలు





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**గబ్బు భరించాల్సిందే(నా). అవును ఇది అక్షరాల సత్యం. అక్కడ పరిస్థితులు నిత్యం చూస్తుంటే ఈ మాట ముమ్మాటికి నిజమే అనేది కార్మికుల నాయకుల, కుటుంబాల, బాధితుల ఆవేదన. జిఎం కార్యాలయానికి కూత వేటు దూరంలో నిత్య సమస్య తిష్ట వేస్తున్న ఈగలు, దోమలతో స్థానికంగా నివసించే వారిని అనారోగ్యం పాలు చేస్తున్నది. పట్టింపు లేని అధికార యంత్రాంగం, చోద్యం చూస్తున్న ఏసీ రూముల సార్లు తీరు కార్మికుల ఆరోగ్యం పట్ల ఉన్న చిత్తశుద్ధికి దర్శనమిస్తున్నది. సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన మాకేంటి మేము ఏసీ రూములలో, ఏసీ కార్లలో తిరుగుతున్నాం, ఆహ్లాదకరమైన ఏరియాలో జీవిస్తున్నాం అన్న విధంగా వారిచ్చే ముఖ భావవ్యక్తీకరణ బాధితులను మరింతగా ఆవేదనకు గురి చేస్తుండడం సిగ్గుచేటని పలువురు బాధను వ్యక్తపరుస్తున్నారు.

# చెన్నాపూర్ సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**:మెదక్ జిల్లాలోని శివంపేట్ మండలం చెన్నాపూర్ గ్రామ సర్పంచ్ గా విజయకేతనం ఎగురవేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆకుల కొమురయ్య (ఎన్.టి.ఆర్)ను శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆకుల కొమురయ్య బారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల కొమురయ్య మాట్లాడుతూ,చెన్నాపూర్ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు.నిత్యం గ్రామ ప్రజల సంక్షేమం కోసం పని చేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కూకట్ పల్లి నుండి వచ్చి తన విజయానికి తోడ్పడిన ప్రతిఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జర్నలిస్టులు జి.నాగన్న , రాజకుమార్, కె.వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, ఆకుల సుధాకర్, చెన్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొల బిక్షపతి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యుద్ధం రెడ్డి, 7 వార్డు సభ్యులు చిన్న యాదగిరి, సీనియర్ నాయకుడు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి

కూకట్ పల్లి పోలీసులు







**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**జాతీయ రహదారి భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీసులు. కూకట్ పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప, శ్రీహర్ష ఫౌండేషన్ హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిసిపి వీరన్న,ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య పాల్గొన్నారు. దీనిలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రహదారిపై హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించడంతోపాటు పువ్వులను అందజేశారు. నిబంధనలను అతిక్రమించి హెల్మెట్ వాడకుండా వెళ్తున్న వారిని గుర్తించి హెల్మెట్లను అందజేయడంతో పాటు వాటి ఉపయోగాలను వారికి తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులతోపాటు,సాయి హర్ష ఫౌండేషన్, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అడిషనల్ డిసిపి వీరన్న తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా సంతోషంగా ఇంటికి చేరుకోవాలని కోరారు.

# సైబర్ నేరాల అడ్డుకట్టకు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్!!

● తెలియని లింకులు క్లిక్ చేయొద్దు ● క్రైమ్ నియంత్రణ అవేర్నెస్తో సాధ్యం ● డిజిటల్ అరెస్ట్ భయపెట్టే, మభ్యపెట్టే ఫ్రాడ్ కాల్స్ ● రామగుండం సైబర్ క్రైమ్ డిఎస్పి రంగారెడ్డి






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 2 (వార్తాప్రభ ప్రతినిధి)**రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను చైతన్యం చేసేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ‹ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్› అనే ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు రామగుండం సబర్ క్రైమ్ డిఎస్పి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించే పోస్టర్ను శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్వర్డ్లు, బ్యాంక్ వివరాలు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. తెలియని లింకులు క్లిక్ చేయొద్దు అని క్రైమ్ నియంత్రణ అవేర్నెస్తో మాత్రమే సాధ్యం అని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ వంటి బయపెట్టే అలాగే మభ్యపెట్టే విధంగా వచ్చే అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ మారుతి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు,లెక్చరర్లు తిరుపతి, నరేష్, కిరణ్మయి, శారద, సుబ్బారావు, శంకరయ్య, ఆంజనేయులు, రామకృష్ణ, రవీందర్, కిరణ్ కుమార్, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీలకు శుభాకాంక్షలు తెలిపిన (టి యు డబ్ల్యూ జే - ఐ జే యు) జిల్లా కమిటి సభ్యులు



**నిర్మల్, జనవరి 02 (వార్తాప్రభ ప్రతినిధి)** నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకుని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జె – ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకలగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జానకీ షర్మిల కు అలాగే జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) విష్ణు వర్ధన్ లకు యూనియన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వృత్తిపరమైన బాధ్యతల్లో జర్నలిస్టులు మరింత రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, జిల్లా కోశాధికారి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, మనోజ్, వేణుగోపాల్, పోశెట్టి, కార్యదర్శి భాను ప్రసాద్, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా సభ్యులు సుదర్శన్, వరప్రసాద్, డిఎస్ మధు, జహీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# పోలీస్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):** 2026 నూతన సంవత్సర శుభ సందర్భంగా కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు, డి.ఐ.కొండలరావు,ఎస్సైలు రామకృష్ణ,చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర సందర్భంగా శాలువాతో సన్మానం చేసి స్వీట్లు అందజేసిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి.అనంతరం సిఐ.కెవి సుబ్బారావు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రజలకు ఎలాంటి సమస్య అయినా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ప్రసాద్,ఎస్.శ్రీధర్ రావు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన నాగుల మల్లేష్



**కూకట్ పల్లి, జనవరి2(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు నూతన సంవత్సర 2025 ముగించుకొని 2026 లో అడుగుపెడుతున్న సందర్భంగా వెంకటేష్ నగర్ 248 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల మల్లేష్, దూరపల్లి పరశురాములు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కిరణ్



**కూకట్ పల్లి,జనవరి 2(వార్తాప్రభ):**కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ను శుక్రవారం కూకట్ పల్లి లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి స్వీట్ బాక్స్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్, అనిత తెలిపారు.

# ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సత్యం శ్రీరంగం..




**కూకట్ పల్లి, జనవరి2 (వార్తాప్రభ):**నూతన సంవత్సరం సందర్భంగా ప్రజాభవన్ లో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డిని, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, శుక్రవారం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

# ఎడిటోరియల్

## టీడీపీ ఎంపీ అభ్యర్థి ఫిక్స్..వైసీపీ మాటేంటి ?

ఎన్నికల టూ ఎన్నికలు అన్నట్లుగా దేశంలో రాజకీయాలు సాగుతున్నాయి. అయిదేళ్ళు ఇపుడు బొత్తిగా తక్కువ సమయంగా కనిపిస్తోంది. అందుకే పదిహేనేళ్ళ పాటు అధికారం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఇక ఒక ఎన్నికల్లో గెలిచేశాం కదా అని ఎవరూ రిలాక్స్ కావడం లేదు, అధినేత నుంచి ప్రజా ప్రతినిధుల వరకూ వచ్చే ఎన్నికల్లో కూడా జెండా పాతాలని పట్టుదల చూపిస్తున్నారు. పైగా చేతిలో అధికారం ఉన్నపుడే మరింతగా ఇమేజ్ పెంచుకోవాలని కూడా చూస్తున్నారు. ఇదిలా ఉంటే చాలా తొందరగానే ఏపీలోని ఒక ప్రతిష్టాత్మకమైన ఎంపీ నియోజకవర్గానికి ఎంపీ అభ్యర్థి ఫిక్స్ అయిపోయారు. విశాఖ ఏపీలో టాప్ లో ఉండే సీటు. ఈ సీటు నుంచి పోటీ చేయడానికి ఎంతో మంది చూస్తారు. పార్లమెంట్ లో కూడా అందరికీ తెలిసే ఎంపీ సీట్లలో విశాఖ ముందు వరసలో ఉంటుంది. సౌత్ లో మోస్ట్ హాట్ ఫేవరేట్ సిటీగా విశాఖ ఉంటుంది కాబట్టి దేశంలో సైతం అక్కడ నుంచి గెలిచి వచ్చిన ఎంపీ విషయంలో అందరి ఫోకస్ ఉంటుంది. అలా చూస్తే 2024 ఎన్నికల్లో ఎంపీగా టీడీపీ కూటమి తరఫున పోటీ చేసిన శ్రీ భరత్ గెలిచారు. ఇక వచ్చే ఎన్నికలకు ఇంకా మూడేళ్ళకు పైగా సమయం ఉంది. అయితే 2029లో కూడా తాను ఎంపీగానే పోటీ చేస్తాను అని శ్రీభరత్ తాజాగా ప్రకటించి సంచలనం రేపారు. ఇక విశాఖ ఎంపీ సీటు మీద బీజేపీ ఆశలు పెట్టుకుంది. పొత్తులు ఉంటే ఎపుడూ బీజేపీకే ఈ సీటు ఇవ్వడం ఆనవాయితీగా ఉంటూ వచ్చేది. కానీ 2024 లో ఆ ఆనవాయితీ పూర్తిగా తప్పింది. విశాఖకు బదులుగా అనకాపల్లి సీటుని బీజేపీకి ఇచ్చారు. ఇక 2029 లో కూడా అదే జరుగుతుంది అని అంటున్నారు. ఎందుకంటే అక్కడ నుంచి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ మరోసారి పోటీ చేయాలని చూస్తున్నారు అని అంటున్నారు. దాంతో టీడీపీకే విశాఖ సీటు అదీ భరత్ కే అన్నది కన్ ఫర్మ్ అయిపోయినట్లే. పైగా ఆయన లోకేష్ కి తోడల్లుడు, బాలయ్యకు అల్లుడు కాబట్టి ఆయన ప్రాధాన్యత కచ్చితంగా ఉంటుందని అంటున్నారు. ఇక విశాఖ ఎంపీ సీటుకు ఇప్పటికి మూడు సార్లు పోటీ చేస్తే 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచింది. దానికి కారణం టీడీపీ జనసేన బీజేపీ ఒంటరిగా పోటీ చేశాయి. ఇంత జరిగినా టీడీపీకి విశాఖలో ఉన్న బలంతో కేవలం మూడు వేల ఓట్ల స్వల్ప తేడాతోనే భరత్ నాడు ఓటమి పాలు అయ్యారు. అయితే కూటమి విశాఖలో పటిష్టంగా ఉంది. పైగా 2024లో అయిదు లక్షలకు పైగా భరత్ కి మెజారిటీ వచ్చింది. ఇంకో వైపు చూస్తే వైసీపీకి ఎంపీ అభ్యర్థి ఎవరు అన్నది ఇప్పటికీ చర్చగా ఉంది. దాదాపుగా ఇరవై నెలలు దగ్గర పడుతున్నా విశాఖ పార్లమెంట్ పరిధిలో ధీటైన నాయకుడు ఎవరూ అన్నది చర్చలకే పరిమితం అవుతోంది. ఇక ఎన్నికల ముందు ఎవరిని దింపినా వర్కౌట్ అయ్యేది కాదని అంటున్నారు. ఎందుకంటే భరత్ జనంలో ఉంటూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. దాంతో పాటు మంచి పట్టు సాధించారు. దాంతో వైసీపీకి ఈ సీటు వెరీ టఫ్ అవుతుందని అంటున్నారు. ఎటూ టీడీపీ నుంచి భరత్ మళ్ళీ పోటీ చేయడం ఖాయం అయినందువల్ల వైసీపీ ఇప్పటి నుంచే బలమైన అభ్యర్థిని బరిలోకి దించి రంగంలోకి దిగకపోతే ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. చూడాలి మరి వైసీపీ నుంచి ఎవరు ముందుకు వస్తారో.

## రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

### - మంత్రి డోలా



ప్రకాశం, జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి): శుక్రవారం పొన్నలూరు మండలం వెల్లటూరు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజ నేయస్వామి పంపిణీ చేశారు. ఈ సందరరేంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూ సమస్యల్ని పరిష్క రించడానికి ప్రభుత్వం రీ సర్వే చేపట్టి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తోంది. కొండేపి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేస్తాం అని ఆయన హామీనిచ్చారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. అలాగే నేడు ఒంగోలులో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు.

## అంత్యాను ప్రాస పదాల ప్రబోధం



కోకిలమ్మ గానము
శ్రేష్టమైన జ్ఞానము
చేకూర్చును లాభము
మనసులోన ధ్యానము
మంచి వారి స్నేహము
బ్రతుకున తొలి స్థానము
ఉంటేనే మంచిది
కొన్నిసార్లు మౌనము
అందాల జీవితము
చేసుకోకు వ్యర్థము
కన్నవారి త్యాగము
చేసుకొమ్ము అర్థము
మితిమీరిన కోపము
తెచ్చిపెట్టు నష్టము
ఎంతైనా క్షేమము
జీవితాన శాంతము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

# బండారు అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రాలు

## సత్యాన్వేషణ పుస్తకావిష్కరణ సభలో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్



**విజయవాడ పశ్చిజనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్ బండారు రాధాకృష్ణ అక్షరాలు సమాజంపై సంధించిన అస్త్రశస్త్రలు అని అవనిగడ్డ శాసన సభ్యుడు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బందరురోడ్డులోని సర్వోత్తమ భవన్ లో శుక్రవారం బండారు రాధాకృష్ణ రచించిన ‹సత్యాన్వేషణ› వ్యాసాల సంపుటిని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పాత్రికేయులకు ప్రశ్నించే గుణం ఉండాలన్నారు. రాధాకృష్ణ ప్రశ్నించే పాత్రికేయునిగా సమాజాన్ని పరిశీలించేవారని గుర్తుచేశారు. ఆరు దశాబ్దాల అనుభవమున్న ఆయన జర్నలిస్టు అనుభవాలను పుస్తకంగా తీసుకువస్తే రేపటి తరానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి ప్రజాస్వామ్యం- ధనస్వామ్యంగా మారిపోవడాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలన్నారు. విశ్రాంత ఆధ్యాపకుడు డాక్టర్ గుమ్మా సాంబశివ రావు పుస్తకాన్ని సమీక్షిస్తూ...50 వ్యాసాలను ఎంపిక చేసి సత్యాన్వేషణ పేరుతో వ్యాసాలుగా ప్రచురించినట్లు తెలిపారు. నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ- వ్యక్తిగత ప్రయోజనాల కోసం రచనలు చేస్తున్న రచయితలున్న నేటి తరుణంలో ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనం ఆశించకుండా సమాజ పునరుద్ధరణ కోసం, వ్యవస్థలో మార్పుకోసం రాధాకృష్ణ రచనలు చేశారన్నారు. రచయిత బండారు రాధాకృష్ణ తనకు ప్రేరణ కలిగించిన అంశాలను వివరించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు. రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు. ఆకాశవాణి దూరదర్శన్ విశ్రాంత సంచాలకుడు గుత్తికొండ కొండలరావు, సీనియర్ పాత్రికేయుడు టీవీ సుబ్బయ్య, సర్వోత్తమ గ్రంథాలయం నిర్వాహకురాలు రావి శారద పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు స్వీయ కవితాగానం చేశారు. నాదెళ్ళ ఉమాదేవి ప్రదర్శించిన వీణవాదన శ్రావ్యంగా సాగింది. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే జరిమానానిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే

**విజయవాడ పశ్చిజనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-2 కార్యాలయం, నందు సర్కిల్-2 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 11 కేసులపై విచారణ జరిపి వారికి =o.3,100/- రూపాయలు జరిమానా విధించారు.మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు జమలయ్య , జైపాల్,శివరామ కృష్ణ, రాజ్ కుమార్ మరియు గోపిరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పాఠశాలకు మైకు బహుకరణ

**జగ్గయ్యపేట జనవరి 2 (వార్తప్రభ)**మండలం పోచంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్) కు పోచంపల్లి గ్రామస్తులు తేల్లూరి గోవిందరెడ్డి మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు సమక్షంలో 17,500/- విలువ చేసే అహూజా కంపెనీ 50 వాట్స్ మైకును పాఠశాలకు బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా మైకు దాత శ్రీ తేల్లూరి గోవిందరెడ్డి మాట్లాడుతూ నేను మరియు నా ఇద్దరు కుమారులు, కుమార్తె ఇదే పాఠశాలలో చదువుకున్నామని. నా కుమారులలో ఒకరు చార్టెడ్ అకౌంటెంట్ గా, మరొకరు సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ గా పనిచేస్తున్నారని, మాకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ పాఠశాలకు మా వంతు సహాయం చేయాలనే సదుద్దేశంతో ఈ పాఠశాలకు ఈ మైకును బహుకరించడం జరిగిందని, విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని, తల్లిదండ్రులకు మరియు పోచంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్నందుకు కృతజ్ఞతగా ఈ పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలనే మంచి ఉద్దేశంతో పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడే మైకును బహుకరించడం ఒక మంచి కార్యక్రమమని తెలియజేస్తూ తేల్లూరి గోవిందరెడ్డి ని దుశ్యాలువా మరియు పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వై శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు అల్లిక నరసింహారావు, కొమరగిరి గంగాధరరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మిద్దె ఆంజనేయులు పాఠశాలకు మైకు బహుకరఈరోజు పోచంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్) కు పోచంపల్లి గ్రామస్తులు శ్రీ తేల్లూరి గోవిందరెడ్డి గారు మండల విద్యాశాఖాధికారి శ్రీ ఎల్ చిట్టిబాబు గారి సమక్షంలో 17,500/- విలువ చేసే అహూజా కంపెనీ 50 వాట్స్ మైకును పాఠశాలకు బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా మైకు దాత శ్రీ తేల్లూరి గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ... నేను మరియు నా ఇద్దరు కుమారులు, కుమార్తె ఇదే పాఠశాలలో చదువుకున్నామని... నా కుమారులలో ఒకరు చార్టెడ్



అకౌంటెంట్ గా, మరొకరు సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ గా పనిచేస్తున్నారని, మాకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ పాఠశాలకు మా వంతు సహాయం చేయాలనే సదుద్దేశంతో ఈ పాఠశాలకు ఈ మైకును బహుకరించడం జరిగిందని, విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని, తల్లిదండ్రులకు మరియు పోచంపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి శ్రీ ఎల్ చిట్టిబాబు గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్నందుకు కృతజ్ఞతగా ఈ పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలనే మంచి ఉద్దేశంతో... పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడే మైకును బహుకరించడం ఒక మంచి కార్యక్రమమని తెలియజేస్తూ శ్రీ తేల్లూరి గోవిందరెడ్డి గారిని దుశ్యాలువా మరియు పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ వై శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు శ్రీ అల్లిక నరసింహారావు, శ్రీ కొమరగిరి గంగాధరరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీ మిద్దె ఆంజనేయులు గార్లు మరియు తదితరులు పాల్గొన్నారు

# నూజివీడులో ఘనంగా ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాల ముగింపు ఉత్సవం



**నూజివీడు: జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాలకి సంబంధించిన ముగింపు ఉత్సవ కార్యక్రమం సాక్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి డా. ఎం. సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్ ఎస్ ఎస్ యొక్క ప్రేరణ అయిన"నాట్ మీ బట్ యూ" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఎన్ ఎస్ ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధి, స్వచ్ఛత, ఆరోగ్యం మరియు అవగాహన కార్యక్రమాల్లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి ప్రత్యేక శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. పరిపాలనా నైపుణ్యం, నాయకత్వం మరియు అంకితభావంతో శిబిరాన్ని ముందుకు నడిపినందుకు ఆయన ప్రశంసలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జియుకేటి నూజివీడు డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.బి లక్ష్మణరావు, యూనివర్సిటీ చీరా కోఆర్డినేటర్ డా. పీవీ లక్ష్మణరావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ (బాలికల విభాగం) డా. టి. దుర్గా భవాని, అలాగే 10 ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొని వాలంటీర్లకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు.ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు 1, 2, 3, 4, 8, 9లకు చెందిన వాలంటీర్లు తమ తమ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి. లక్ష్మణరావు, ఎస్. ప్రతిమ, ఎం. సత్యదేవ్, డా. యు. పావని, డా. జి. భాను వినోలియా, శ్రీ టి. శేషు కుమార్ ల సమర్థ నాయకత్వంలో గ్రామాభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లతో పాటు వారికి నిరంతరం మార్గదర్శకత్వం అందించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ సేవలు ప్రశంసనీయం అని రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ అధికారి కొనియాడారు. వారి అంకితభావమే ఈ ప్రత్యేక శిబిర విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఈ వాలెడిక్టరీ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లలో సేవా స్ఫూర్తిని మరింత బలపరచి, భవిష్యత్తులో సమాజ సేవలో ముందుండేలా ప్రేరణనిచ్చిందని వక్తలు తెలిపారు.

# ఉచిత ఫల మరియు పూల మొక్కల పంపిణీ కార్యక్రమము

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిజనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాలుష్యాన్ని తగ్గించే దిశగా మొక్కలను నాటి ఆంధ్రప్రదేశ్ను హరితాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ఉచిత పండ్ల మరియు పూల మొక్కలను పంపిణీ చేస్తున్నారని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో గల మూడు నియోజకవర్గాలలో ప్రజలకు ఉచితంగా పండ్ల మరియు పూల మొక్కలను నేటి నుండి పంచ బోతున్నారని ఆసక్తిగల ఎన్జీవోలు, స్వయం సహాయక బృందాలు, ప్రజలందరు పాల్గొని ఆంధ్రప్రదేశ్ ను హరితాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## అన్నవరం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జనవరి 2 (వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామీణ సిసి రోడ్లకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామాన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య, పొలాలకు వెళ్లే డొంక రోడ్ల సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే , వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నితిన్ , పంచాయతీరాజ్ ఏ ఈ శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, కాచవరం కాలువ చైర్మన్ కానూరి కిషోర్, డోగుపర్తి విష్ణు, సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యలమందల కవి, ఏపీవో రామకృష్ణ, వడ్డేంపుడి సీతారాములు, గీత శ్రీనివాసరావు, చారల శ్రీను, తిక్కల రమేష్, బాణావతు లక్ష్మి, చిగురుపాటి ప్రసాద్ , హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంగేపు రంగారావు పుట్టినరోజు వేడుకలు



**పెనమలూరు, జనవరి 2 ( వార్తా ప్రభ ప్రతినిధి)** పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ పెనమలూరు నియోజవర్గం టిడిపి పార్టీ అధ్యక్షులు సంగేపు రంగారావు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ బీసీ సెల్ అధ్యక్షులు గా ఉంటూ మీ సేవలు ప్రజలకు అందించాలని ఈ పార్టీకి ప్రతిష్టకు కృషి చేయాలని మీరు మంచి ఆరోగ్యంతో సిరిసంపదలతో తులతూగాలని ప్రజలకు సేవ చేయాలని అన్నారు. అలాగే గోసాల యనమలకుదురు పునాదిపాడు గ్రామాల్లో కూడా బీసీ సెల్ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు పెనమలూరు నియోజకవర్గ యువ నాయకులు బోడె వెంకటరామ్, టిడిపి నాయకులు అనుమోలు ప్రభాకర్ రావు,కోయ ఆనంద్, పీత గోపీచంద్ , సొంటి శివరాం ప్రసాద్ , తాడిచెట్టి వీరస్వామి, అన్నే ధనయ్య, తుమ్మలపల్లి హరికృష్ణ, వెలగపూడి శంకర్ బాబు, కొండ ప్రవీణ్ , సుబ్రహ్మణ్యం, వణుకూరు విక్రమ్, బొర్రా వెంకట్ కంకిపాడు పార్టీ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, యార్లగడ్డ సుచిత్ర , జన్నే నాగరాజు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పడవ పోటీల ట్రయల్ రన్ లో అపశృతి

### పడవలో నుంచి కాలువలోకి పడిపోయిన కలెక్టర్

**ఆత్రేయపురం, కోనసీమ డిసెంబర్ 02 ( వార్తా ప్రభ ప్రతినిధి).** పర్యాటకశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పడవ పోటీలు శుక్రవారం ఉదయం పులిదిండిలో ప్రారంభమయ్యాయి. ట్రయల్ రన్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కయాకింగ్ బోట్ ఎక్కారు. బోటు బ్యాలెన్స్ తప్పడంతో కలెక్టర్ కాలువలోకి పడిపోయారు.

# కోస్తా అభివృద్ధికి జాతీయ రహదారుల విస్తరణ కీలకం

## - మంత్రి కొల్లు రవీంద్ర.

**మచిలీపట్నం జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కోస్తా ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమీక్ష సమావేశం గురించి వివరించారు. జాతీయ రహదారుల విస్తరణ పనుల పురోగతిపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి 65తో పాటు కోస్తా జాతీయ రహదారి 216 విస్తరణ పనులకు సంబంధించి సుమారు రూ.35 వేల కోట్లతో ప్రతిపాదనలు



రూపొందించామని వెల్లడించారు. ఈ రహదారి విస్తరణల ద్వారా జిల్లాలో రవాణా వ్యవస్థ పూర్తిగా మారిపోనున్నదని, పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మచిలీపట్నం పోర్టుకు జాతీయ రహదారుల కనెక్టివిటీ మెరుగుపడడం వల్ల ఎగుమతులు-దిగుమతులు సులభమవుతాయని తెలిపారు. ఫలితంగా కోస్తా ప్రాంతం మొత్తం గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్‌గా రూపాంతరం చెందనుందని అన్నారు. ఇది జిల్లాతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు సమిష్టిగా కృషి చేస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకరిస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణ పనులు వేగంగా పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## టిడిపి నాయకులు పోకల జోగిరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నల్లగోపుల వెంకట చలపతి.



**కలిదిండి జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పోకల జోగి రాజు పుట్టినరోజు సందర్భంగా వారి నివాసం వద్ద కలిసి కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర కార్మికుల సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతిరావు, కొండంగి సొసైటీ బ్యాంకు చైర్మన్ పన్నాస కృష్ణ పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కార్యకర్తలకు అండగా టిడిపి ప్రభుత్వం ఉంటుంది



**పెనమలూరు, జనవరి 2 ( వార్త ప్రభ ప్రతినిధి)**తెదేపా కార్యకర్తలకు భరోసాగా ప్రమాద భీమా సౌకర్యం కుటుంబానికి ఎంతో ఉపయోగకరం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో తాడిగడప గ్రామంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తగా బంద్రపల్లి సుబ్బారావు , పార్టీ కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తూ పార్టీ పటిష్ఠతకు పనిచేసి ఇటీవల ప్రమాదవశాత్తు సుబ్బారావు మరణించినారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రమాదభీమా సౌకర్యం వలన, సుబ్బారావు భార్య కోటేశ్వరమ్మ నామినిగా ఉండటంతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , ఆమెకు 5 లక్షల రూపాయల భీమా నగదు ధృవీకరణపత్రం అందించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, కార్యకర్తలకు అండగా ఉండేలా, ప్రమాదవశాత్తు గాయపడినా, మరణించినా ఆర్థిక తోడ్పాటు ఉండేలా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు భీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మరణించిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, వివిధ స్థాయిల్లో అంగవైకలం ఉన్నప్పటికీ ఆర్థిక తోడ్పాటు ఇచ్చేలా అవకాశం ఉందన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించడంతో, మిగతా పార్టీలకు స్ఫూరిగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ కలిసిన నల్ల గోపుల వెంకట చలపతి.



**కలిదిండి జనవరి 2 (వార్తా ప్రభ)** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్‌ను విజయవాడలోని వారి నివాసంలో కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర కార్మికుల సంక్షేమ బోర్డు డైరెక్టర్ నల్లగోపుల వెంకట చలపతిరావు 2026 సంవత్సరంలో మండలి రాజేష్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రహదారి భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన

**మచిలీపట్నం జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతియొక్క విద్యార్థిపై ఉందని బందరు ట్రాఫిక్ ఎస్సై బాలాజీ అన్నారు. శుక్రవారం నారాయణ టెక్నో స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన నిర్వహించారు. రహదారి నియమ నిభంధనలు పాటించకపోవడం వాహన చోదకులతో పాటూ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. రహదారి నియమాలను ప్రతిఒక్కరు పాటించడం ద్వారా ప్రమాదాల సంఖ్యను తగ్గించగలమని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలను ఇస్తే తల్లిదండులపై కేసులు నమోదు చేస్తామన్నారు, అలాగే హెల్మెట్ను, సీట్ బెల్టును ధరించి మాత్రమే వాహనాలు నడపాలన్నారు. రాష్ , నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన ఎందరో యువకులు తమ శరీర భాగాలను ప్రాణాలను పోగొట్టుకుని వారి తల్లిదండ్రుల జీవితాల్లో చీకట్లను నింపారని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనం కేవలం ఇరువురు మాత్రమే ప్రయాణించడానికి రూపొందించబడింది, కానీ కొందరు ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ అదుపు తప్పి ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ ను తప్పక పొందాలని, రహదారి నియమాలను పాటిస్తూ రహదారి ప్రమాదరహిత దేశాన్ని నిర్మించడం భావితరంపై ఆధారపడి



ఉందని అన్నారు. విద్యార్థులు కూడా రహదారులపై నిర్లక్ష్యముగా వాహనాలను నడపడం శోచనీయమన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటుగా తమ విధులను, రహదారి నియమాలను పాటించిన నాడే ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ టెక్నో స్కూల్ యాజమాన్యం , ట్రాఫిక్ సిబ్బంది కూడా పాల్గొన్నారు

## హసనాపురంలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**అనుమసముద్రంపేట జనవరి 02 (వార్తాప్రభ)** ఏ ఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల తహశీల్దారు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ మేరకు హసనాపురం జువ్వలగుంటపల్లి గ్రామాలకు చెందిన రైతులకు ఈ పాస్ పుస్తకాలను అబ్బూరు రమేష్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇటీవల చేపట్టిన రీసర్వే ప్రకారం హసనాపురం కూనలమ్మ పాడు ఈ రెండు రెవెన్యూ గ్రామాలలో రైతులకు వారి భూమి సంబంధించిన 260 పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తాహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. అలాగే ఈ గ్రామాలలో ఇతర రెవెన్యూ సమస్యల గురించి గ్రామస్తులతో తహశీల్దారు మాట్లాడారు. అయితే గతంలో రీ సర్వే చేసిన సమయంలో కొంతమంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పుల తడకగా ఉన్నాయని సవరణ కోసం వినతి



పత్రాలను అందజేశామని తెలిపారు. అయితే పట్టాదారు పాసుపుస్తకాలో తమ భూములకు సంబంధించి తప్పులుగానే ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తప్పులుగా ఉన్న వాటిని సవరణల కోసం దరఖాస్తు చేసుకోవాలని వెంటనే సరి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. రైతులకు మేలు చేకూర్చే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమని తెలిపారు. ఈ మేరకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లు ఆర్ ఐ మస్తాన్ వీఆర్వో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోర్టు కనెక్టివిటీ రహదారులు, రింగ్ రోడ్డు అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు-ఎంపీ వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణాజిల్లా జాతీయ, రాష్ట్ర రహదారులు, పోర్టు కనెక్టివిటీ రహదారులు, రింగ్ రోడ్డు అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు రూపొందించామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం ఉదయం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, అవనిగడ్డ, పెడన, పామర్రు, గుడివాడ, పెనమలూరు, విజయవాడ తూర్పు నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్ రావుతో కలిసి జాతీయ, రాష్ట్ర రహదారులు, పోర్టు కనెక్టివిటీ రోడ్లు, అమరావతి రింగ్ రోడ్డు అభివృద్ధి, భూ సేకరణ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీతో పాటు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు వారి పరిధిలోని 216, 65, 165 జాతీయ రహదారుల అభివృద్ధిలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. 4 వరుసలుగా ఉన్న జాతీయ రహదారి 65ను 6 వరుసల రహదారిగా, అదేవిధంగా 2 వరుసలుగా ఉన్న జాతీయ రహదారి 216ను 4 వరుసల రహదారిగా విస్తరించేందుకు రూపొందిస్తున్న వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)లో పలు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని వారు జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులను కోరారు. అనంతరం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర సంయుక్తంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తిచేసి పోర్టు కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. దీనిలో భాగంగా దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో పోర్టు అనుసంధాన రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దాదాపు రూ.2 వేల కోట్ల వ్యయంతో మచిలీపట్నం విజయవాడ 4 వరుసల జాతీయ రహదారి 65ను 6 వరుసల రహదారిగా విస్తరిస్తున్నామని, అలాగే జనాభా పెరుగుదల, వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు దృష్టిలో పెట్టుకుని రూ.38 వేల కోట్ల వ్యయంతో 189.930 కిలోమీటర్ల అమరావతి రింగ్ రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.25 కోట్ల వ్యయంతో



గుడివాడ పట్టణంలో జాతీయ రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. 350 కిలోమీటర్ల కత్తిపూడి-ఒంగోలు 2 వరుసల 216 జాతీయ రహదారిని 4 వరుసల రహదారిగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెబుతూ, లోసరి వంతెన నుంచి తాళ్లపాలెం, గిలకలదిండి, ఉల్లిపాలెం, వాడపాలెం, కోడూరు మీదుగా తీరం వెంబడి అనుసంధానం చేసి అభివృద్ధి చేసేందుకు మంత్రి కొల్లు రవీంద్ర సూచన చేశారని, దీనివల్ల పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై కేంద్రమంత్రి నితిన్ గట్కరితో చర్చించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పీఎం గతిశక్తి పథకం ద్వారా పామర్రు, చల్లపల్లి ప్రాంతాలను జాతీయ రహదారులతో అనుసంధానానికి సంబంధిత అధికారులతో ప్రతిపాదించినట్లు తెలిపారు. మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, పెనమలూరు వద్ద డ్రైనేజీ సమస్యలు, అవసరమైన చోట్ల అప్రోచ్ రహదారులు, అండర్ పాస్ ల ఏర్పాటు చేసే విధంగా డి పి ఆర్ లో రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. కంకిపాడు నుండి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రతిపాదించామని దీనిని రింగ్ రోడ్డుతో అనుసంధానానికి సూచించామన్నారు. సమావేశంలో జాతీయ రహదారుల ఆర్వో ఆర్ కే సింగ్, పీడీ విద్యాసాగర్, రాష్ట్ర రహదారులు ఆర్వో హరికృష్ణ, పీడీ సాయి శ్రీనివాస్, అమరావతి రింగ్ రోడ్ పిడి పార్వతీశం, ఆర్ అండ్ బి ఎస్ఈ శంకర్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్, డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

**నారాయణపేట జనవరి 02:(వార్తా ప్రభ ప్రతినిధి)** నారాయణపేట జిల్లా 3 వ విద్య వైజ్ఞానిక ప్రదర్శనను నారాయణపేట మండలం జాజాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంను నారాయణపేట జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిక్ జైన్ అడిషనల్ కలెక్టర్ శ్రీను,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ నాకు సామాన్య శాస్త్రం అంటే చాలా ఇష్టం అని నేను కలెక్టర్ గా కాకుండా ఇంజనీర్ గా చెప్పుకోవడం చాలా ఇష్టం అని విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్ మీరే అని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు బాగా వినాలని, ఏదైనా సాధించాలంటే ముందు ఆచరించాలని మనం చేయాలనుకున్నది ఫెయిల్ అయితే ఎందుకు ఫెయిల్ అయ్యింది మనకు తెలిసివస్తుంది అని అన్నారు,

## బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



**మచిలీపట్నం జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో క్ష్మ శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం . నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల్య వివాహ ముక్తా భారత్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పిడి ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్.రాణి, నోడల్ అధికారి సుధారాణి, ఈవో విజయ లక్ష్మి జిల్లాలోనీ 8 ప్రాజెక్ట్ ల సిడిపిఓలు , శిశు సంరక్షణ అధికారి బి. కిషోర్ , సంరక్షణ అధికారులు మధుబాబు,ప్రశాంతి, శైలజ, సమన్వయకర్త నాగరాజు తదితర ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలును పరిశీలించిన డీఈవో



**మచిలీపట్నం జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు శుక్రవారం మచిలీపట్నం పార్క్‌లోని ఎంపిఎల్ హైస్కూల్‌ను సందర్శించారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలును పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల అభ్యాస ఫలితాలు, ధృవీకరించబడిన మూల్యాంకన పుస్తకాలు, నోట్ దిద్దుబాట్లు ఇతర విద్యా రికార్డులను సమీక్షించారు. ఆయన కాసేపు విద్యార్థులతో సంభాషించారు, మధ్యాహ్న భోజనం (ఎండిఎం)ను పరిశీలించి, తిని రుచి చూశారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన సూచనలను ఉపాధ్యాయులకు జారీ చేశారు.

## స్టీ కాలనీ లో ఎన్ఎస్ఎస్ శిబిరం



**మచిలీపట్నం జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 1 ఆధ్వర్యములో ప్రత్యేక సేవా శిబిరంను ప్రారంభించారు. శుక్రవారం బందరు కోట ఎస్టీ కాలనీ లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, డివిజన్ ఇంచార్జి అనిల్ కుమార్ లు ప్రారంభించారు. తొలి రోజు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా విద్య అవశ్యకత, ఆరోగ్య సంరక్షణ, బాల్యవివాహాల నియంత్రణ పై అవశ్యకత తెలియచేస్తూ సర్వే చేపట్టారు. ఎస్టీ కాలనీ లో నిరుపేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడు రోజుల పాటు పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారిని డా. సల్మా తెలిపారు. ఈ కార్యక్రమం లో డా. శేషా రెడ్డి, శ్రీకాంత్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో చదవాలి



**పోదూరు:జనవరి 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో చదువులు చదవి ఉన్నతులవ్వాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోదూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నూతన సంవత్సరం పండుగను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కీర్తి శేషులు మామిడిశెట్టి ధర్మారావు గారి జ్ఞాపకార్థం మనుమడు మామిడిశెట్టి క్రాంతి కుమార్ ఏర్పాటు చేసిన కేక్, కర్రీ పఫ్, స్వీట్స్ ను నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అందించారు. అనంతరం విద్యార్థులు సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, మామిడిశెట్టి భద్రయ్య, గెద్దం స్వతంత్ర కుమార్, ఎలీషా, యం. వరలక్ష్మి, కే. వెంకటేశ్వరమ్మ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 18**



ఉన్దు మదకళిత్రన్ ఓడాద తోళ్వలియన్
నన్ద గోపాలన్ మరుమగళే ! నప్పిన్నాయ్ !
గన్దమ్ కమళుమ్ కుళలీ ! కడై తిరవాయ్
వన్దెఙ్గుమ్ కోళి అళైత్తనకాణ్ మాదవి
ప్పన్దల్ మేల్ పల్ కాల్ కుయిలి నఙ్గళ్ కూవినకాణ్
పన్దార్ విరలి ! ఉన్ మైత్తునన్ పేర్పాడ
చ్చెన్దామరై క్కైయాల్ శీరార్ వళై యొలిప్ప
వన్దు తిఱవాయ్ మగిళ్న్దేలో రెమ్బావాయ్.॥

వివరణ: నీలాదేవి మేల్కొలుపు – పురుషకార ప్రార్థన
ఓ యాదవ వంశపు సౌందర్యరాశి! మేమందరం నీ ద్వారం వద్ద నిలబడి అర్థిస్తున్నాము.

1. **నందగోపుని కోడలు:** ॥మదించిన ఏనుగులను అదుపు చేయగల శక్తిమంతుడు, యుద్ధంలో శత్రువులకు వెన్ను చూపని పరాక్రమశాలి (ఓడాద తోళ్వలియన్) అయిన నందగోపుని కోడలా! ఓ నప్పిన్నమ్మా! నీవు సామాన్యురాలివి కాదు. అంతటి వీరుని ఇంటి మహాలక్ష్మివి.॥

2. **గంధం వెదజల్లే కురులు:** ॥పరిమళాలు వెదజల్లే ఒత్తైన కేశసంపద కలిగిన ఓ తల్లీ (గన్దమ్ కమళుమ్ కుళలీ)! దయచేసి తలుపు తెరవమ్మా.॥

3. **ప్రకృతి పిలుపు:** ॥తెల్లవారింది అనడానికి గుర్తులు చూడు. కోళ్లు అన్ని దిక్కుల నుండి కూస్తున్నాయి. మాధవీ లతా పందిరిపై (జాజి తీగపై) కూర్చున్న కోకిలల గుంపులు (కుయిలి నఙ్గళ్) మాటిమాటికీ కూస్తున్నాయి. ప్రకృతి అంతా కృష్ణుని సేవకు సిద్ధమైంది, నువ్వు ఇంకా నిద్రపోతున్నావా?

4. **గాజుల సవ్వడితో స్వాగతం:** ॥బంతిని చేతిలో పట్టుకున్న ఓ క్రీడావినోదినీ (పన్దార్ విరలి)! నీ ప్రియుడు, మాకు స్వామి అయిన ఆ శ్రీకృష్ణుని (మైత్తునన్) నామాలు పాడటానికి మేము వచ్చాము. నీవు సంతోషంగా వచ్చి (మగిళ్ న్దు), నీ ఎర్రని తామరల వంటి చేతులతో (శెన్దామరై క్కైయాల్)... చేతికి ఉన్న గాజులు ‹గల్లు గల్లు› మని సవ్వడి చేస్తుండగా (వళై యొలిప్ప) ఆ తలుపులు తీయమ్మా.॥

సందేశం – పురుషకారం
ఈ పాశురం శ్రీవైష్ణవ సాంప్రదాయంలో అత్యంత ముఖ్యమైన ‹పురుషకారాన్ని› సూచిస్తుంది.
అమ్మ దయ: భగవంతుని (కృష్ణుని) నేరుగా చేరడం కంటే, అమ్మవారి (నీలాదేవి) ద్వారా వెళితే ఆయన అనుగ్రహం సులభంగా లభిస్తుంది.
ఆనందకరమైన భక్తి: నప్పిన్నై బంతిని పట్టుకుని ఉండటం ఆమె లీలా వినోదాన్ని సూచిస్తుంది. భక్తి అనేది భారం కాదు, అది ఒక ఆనందకరమైన అనుభూతి.
మంగళకరమైన శబ్దం: గాజుల సవ్వడి మంగళకరమైనది. అమ్మవారి హస్త స్పర్శతో తలుపులు తెరుచుకుంటే, భక్తుల కోరికలు నెరవేరుతాయి.
భక్తుల పిలుపు:
॥ఓ నప్పిన్నై పిరాట్టీ! నీవు తలుపు తీస్తే ఆ కృష్ణుడు మమ్మల్ని కాదనలేడు. నీ గాజుల సవ్వడితో మా బతుకులను బంగారం చేయమ్మా. ఆ పరమాత్మను కీర్తించే భాగ్యాన్ని మాకు ప్రసాదించు!॥

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**–రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## బంటుమిల్లి మండలంలో సదరన్ సర్వేపై అవగాహన




**కృత్తివెన్ను,జనవరి 2 (వార్తాప్రభ) :** సదరన్ రీసర్వే ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టింది ఈ రి సర్వేలో భాగంగా శుక్రవారం బంటుమిల్లి మండలంలో పెందూరు ,బంటుమిల్లి, అర్తమురు ముంజులూరు, కంచడం, గ్రామా పంచాయతీ పరిధి లో ఫోర్ పేస్ లో ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న రీ సర్వే నిర్వహించరు ఈ నెల నుంచి రెండో తారీకు మొదలైన ఈ సర్వేపై రైతులు పూర్తి వివరాల తెలుసుకోవాలని – ---తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పూర్ణచంద్రరావు సర్వేలు డివై దాసు సచివాలయం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎండపల్లి పంచాయతీలో 217 భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ...



**కృత్తివెన్ను,జనవరి 2 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం ఎండపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రీ సర్వే పూర్తి అయ్యి కొత్తగా ఏటువంటి నాయకుల బొమ్మలు లేకుండా ప్రభుత్వ రాజ ముద్రతో భూ యాజమాన్య హక్కు పత్రములు 217 రాగా,ఈ భూ యాజమాన్య హక్కు పుస్తకముల ను శుక్రవారం ఎండపల్లి పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు పాస్ పుస్తకంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల డిప్యూటీ తాసిల్దార్ ఎల్. శశి కుమార్ . గ్రామ సర్పంచ్ పిన్నింటి ప్రభుజి . మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవి . గ్రామ రెవెన్యూ అధికారి సిహెచ్ . శ్రీనివాసరావు. రైతులు మరియు కుటమి నాయకులు పాల్గొన్నారు....

# గత ప్రభుత్వ తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిచేస్తుంది..

● పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము, ఎంపీ కేశినేని చిన్నిలు





**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** చేతకాని పాలనతో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ మండలం సిద్ధాంతం గ్రామంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి యజమాన్యపు హక్కు మరియు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని (విజయవాడ) లు రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. గత పాలకులు వ్యవస్థలను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసన్నారు. ప్రజల ఆస్తులపై మహాత్మా గాంధీ మాదిరిగా జగన్ ఆయన ఫోటోలను ముద్రించుకొని, ప్రజాధనంతో పబ్లిసిటీ చేసుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులు ఎంతో ఆనందంగా తీసుకుంటున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే 25వేల పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, నేటి నుండి ఈ నెల 9వ వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు, ఎంఆర్ఓ కిరణ్ కుమార్, గ్రామ నాయకులు ఇస్రా శ్రీనివాసరావు, వీరవరపు ఏసుబాబు, అడుసుమిల్లి గోపాలకృష్ణ, అడుసుమిల్లి లక్ష్మణరావు, సురేష్, కోరుమిల్లి స్వామి, మదిరి సుబ్బారావు, కటారి రాంబాబు, ఇస్రా కృష్ణమూర్తి, బాజీ, కోటిలింగం, పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**వాసే మురళి ఆధ్వర్యంలో చీరలు పంపిణి.. :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు వాసే మురళి ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసే మురళి మాట్లాడుతూ సంప్రదాయానికి చిహ్నంగా భావించి గ్రామీణ ప్రాంతాల్లో చీరలను ముఖ్యంగా గౌరవం, ఆర్థిక బలం చేకూర్చే లక్ష్యంతో మహిళలకు చీరలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో దారుణం.. టీడీపీ నేతపై అటాక్..

బాధితులను పరామర్శించిన కూటమి నాయకులు..

**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** గుడివాడలోని గుడ్మెన్ పేటలో టీడీపీ నేతపై హత్యాయత్నం జరిగింది. దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడ్మెన్ పేట సెంటర్లో టిడిపి నేత ఇమ్మాన్యుయేల్ పై కత్తులు, రాళ్లతో మూకుమ్మడి దాడి చేశారు వైసీపీ వర్గీయులు.. ! ఇమ్మాన్యుయెల్ను చంపేందుకు ప్రయత్నిస్తుండగా.. స్థానికులు అడ్డుకున్నారు. దీంతో వారిపైనా వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇమ్మాన్యుయెల్తో సహా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలికి రావడంతో వైసీపీ వర్గీయులు పారిపోయారు. గాయపడిన వారిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గత రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేత రాజేష్ స్వల్ప ఘర్షణ జరిగింది. దీనికి కొనసాగింపుగా ఈ దాడి జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గుడివాడ టూ టౌన్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న కూటమి పార్టీల నాయకులు బాధితులను పరామర్శించారు. మరోవైపు హాస్పిటల్ ప్రాంగణానికి గుడ్మెన్ పేట వాసులు భారీగా చేరుకున్నారు.



**ప్రాణహానీ..** వైసీపీ నాయకుల నుండి తనకు ప్రాణహాని ఉందని టీడీపీ నేత ఇమ్మాన్యుయెల్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 మంది వరకు తనపై దాడి చేశారన్నారు. వైసీపీ నేతలు రాజేష్, ఎలీషా ప్రోత్భలంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. స్థానికులు స్పందించి అడ్డుకోకుంటే ఇమ్మాన్యుయెల్ను చంపేసేవారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

# పల్లె పండుగ-2.0 లో హైవే అనుసంధాన రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ.





**చల్లపల్లి:అవనిగడ్డ,జనవరి 2 (వార్తాప్రభ) :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నియోజకవర్గంలో పల్లెపండుగ 2.0 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరంలో ఆర్.అండ్.బీ రోడ్డు వద్ద నుంచి జాతీయ రహదారి–216 వరకూ కనెక్టివిటీ కోసం నూతన తారు రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే భూమిపూజ చేసి ప్రారంభించారు. పల్లెపండుగ –2.0 కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.45లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామ సీమల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి పూర్వపు ఔన్నత్యం కల్పించేందుకు పవన్ కళ్యాణ్ తన శాఖ ద్వారా తగిన నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పల్లె పండుగ మొదటి విడతలో పవన్ కళ్యాణ్ సహకారంతో ఉపాధి పథకం నిధులు రూ.31కోట్లతో నియోజకవర్గంలో 50 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. తాజాగా చేపట్టిన పల్లెపండుగ–2 కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ.కోటీ 90లక్షలతో ఆరు తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రానికి విడుదల అయిన సాస్కి నిధుల నుంచి నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ.14.57 కోట్లతో మరో ఆరు తారు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రధాన రహదారుల నిర్మాణం విస్మరించిన నిర్లక్ష్య ఫలితంగా ధ్వంసమైన అన్ని రహదారులను కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

**గోకులం షెడ్డు ప్రారంభం..** పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా లక్ష్మీపురంలో పాడిరైతు కనకమేడల రంగారావు ఉపాధి నిధులు రూ.2,03,000లు సబ్సిడీతో లబ్ధిదారు వాటా రూ.27వేలతో నిర్మించుకున్న గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, స్వచ్ఛ ఏపీ డైరెక్టర్ బోలెం నాగమణి, పీఏసీఎస్ చైర్మన్లు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), బొందలపాటి వీరబాబు, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, ప్రముఖులు కొత్తపల్లి భుజంగరావు, గుడిసేవ విష్ణుప్రసాద్, ఎంపీడీఓ ఎంఎం ఆనందకుమారి, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈఈ బొప్పన శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి శైలజ, జి రామ్ జీ చట్టంఏపీఓ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డు శ్యామల నగర్ లో యాశయ్య అనే వ్యక్తిపై దాడి

● జననివాసాల మధ్య ప్లాస్టిక్ వ్యర్థాలను ● తొలగించమన్నందుకు తరచూ గొడవ



**పెడన,జనవరి 2 (వార్తాప్రభ) :** పట్టణంలోని పదో వార్డు శ్యామల నగర్ లో పిక్కిలి యేసయ్య పిక్కిలి రమేష్ పొగడ్త చరణ్ పై పొగడ్త దావీదు (పాస్టర్) గత నెల డిసెంబర్ 31 న దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి దావీదు అనే వ్యక్తి జననివాసాల మధ్య కుప్పలు కుప్పలుగా ప్లాస్టిక్ వ్యర్థాలను మద్యం సీసాలను రోడ్డును ఆక్రమించుకొని నిల్వ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో దావీదు తరచు గొడవలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. నేను అధికార పార్టీ నాయకుడిని మీకు దిక్కున చోట చెప్పుకోమని అంటున్నాడని తెలిపా రు . నా గత రాత్రి బాధితుడు హాస్పటల్ లో ఉండగా తన నివాసానికి వెళ్లి తలుపులు బద్దలు కొట్టాడని దీంతో బెంబేలెత్తిన పిల్లలు పారిపోయారని బాధితులు యేసయ్య తెలిపాడు.దావీదు అతని కుమారుల వల్ల తనకు ప్రాణహాని ఉంది అని అంటున్నాడు.దీనిపై స్థానికులు అధికారులకు జిల్లా కలెక్టర్ కి ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం మాత్రం శూన్యం. ఈ దాడి పై ఉప్పాల రాము మాజీ మంత్రి పేరు నాని స్పందించి అండగా ఉండాలని బాధితుడు కోరాడు.

# నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు



**నూజివీడు,జనవరి 2 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మ త్సవాలు 01వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రారంభమయ్యాయి.॥శిక్షణతో భద్రత – సాంకేతికత ద్వారా పరివర్తన ॥ అనే స్లోగన్ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో ఈరోజు కార్యక్రమంలో భాగంగా ట్రైనీ వాలంటరీస్ ని గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పి కృష్ణ ప్రసాద్, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఈ శేషయ్య (మాస్టారు), నూజివీడు లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ కె రఫీ, వాసవి క్లబ్ అధ్యక్షులు మానేపల్లి సతీష్ కుమార్, రోటరీ క్లబ్ సిద్ధార్థ కాలేజ్ ప్రిన్సిపాల్ గొల్లపూడి రవిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మాసోత్సవాలను ఘనంగా జరపాలని, అందులో ప్రతి ఒక్కరూ రవాణా శాఖ చేసే కార్యక్రమాలన్నిటిలో భాగం పంచుకుంటామని స్వచ్ఛందంగా ఈ మాసోత్సవాలని ఘనంగా జరిపిస్తామని వచ్చిన ప్రతి ఒక్కరు మాట ఇచ్చారు. రోడ్డు భద్రత కార్యక్రమం అనేది మనం ఒక జీవితంలో ఒక భాగంగా ఉండాలని అందులో మనం అందరం పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అతిథులుగా వచ్చిన వారు తెలియజేశారు.

## గుడివాడ పోలీసు విభాగం బలోపేతానికి ఏఎన్నార్ కళాశాల రు॥ లక్ష విరాళం..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** గుడివాడలో డి.ఎస్.పీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి అక్కినేని నాగేశ్వర రావు కళాశాల కమిటీ తమ వంతు సహకారంగా రు॥ 50,000/–లు, అలాగే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అభివృద్ధికి మరో రు॥50,000/–లు మొత్తం రు॥ 1,00,000/–ల చెక్కును అందించారు. ఈ చెక్కును కళాశాల కమిటీ అధ్యక్షులు ఎల్.ఆర్.కే. ప్రసాద్ మరియు వజ్రోత్సవ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాస రావు లు కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండపల్లి శ్రీనివాస్ కి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో పోలీసు విభాగం అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందజేసినట్లు తెలిపారు.

## మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో "బండారు"కు ఘనసత్కారం..



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** మానవతా సభ్యుడైన బండారు రాధాకృష్ణ మూర్తి రచించిన సత్య అన్వేషణ పుస్తక ఆవిష్కరణ సందర్భంగా విజయవాడ లోని సర్వోత్తమ లైబ్రరీలో వైభముగా మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ మరియు సన్మాన కార్యక్రమం ఘనముగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సుబ్బారావు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఆద్యంతము రసభరితముగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రచయితలు కవులు సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ క్రమంలో వక్తలు అనేకమంది వారి కృషిని కొనియాడారు. పాత్రికేయుని ప్రశ్నించడం అనే వినూత్న ప్రయోగము పుస్తకము ద్వారా ప్రజలకు అందజేశారు. గుడివాడ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటులో ఆయన కృషి గురించి గుడివాడ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి తెలియజేసారు. తరువాత దండమూడి సీతారామస్వామి, బసవ నాగన్న నరహరిశెట్టి ప్రసాదు శ్యామ్..లను ఘనముగా పూలదండలతో దుశ్శాలువతో ఘనముగా సత్కరించారు.

## బి.సి. సంఘం బలోపేతం దిశగా కృషీ చేద్దాం

– మాజీ మంత్రి కఠారి ఈశ్వరకుమార్



**గుడివాడ,జనవరి 2 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం "రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్" దారం నాగరాణి.. మాజీ మంత్రివర్యులు కటారి ఈశ్వర్ కుమార్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కతారి యొక్క సహకారం బిసి సంఘం కి ఎప్పుడు ఉంటుంది అని నమ్మకం అలాగే ఆయన సహాయ సహకారాలు.. సలహాలు నిరంతరం తనకు అందిస్తూ, బీసీ సంఘంని ముందుకు తీసుకువెళ్లడంలో సపోర్టుగా ఉండమని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కటారి ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ బీసీలకు ఎక్కడ ఏ విషయంలోనైనా అన్యాయం అనేది జరిగితే దానిని పరిష్కరించే దిశగా ఆయన ముందుంటాను అని దారం నాగరాణి కి, బీసీ సంఘం కి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు డొక్కు లక్ష్మి, మెరుగుమాల రవి, కొలుసు లాల లజపతిరావు, నెరుసు లక్ష్మీరాజ్యం, శ్రీనివాసరావు, మోహనరావు, అనోకు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పార్థసారథి క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్




**నూజివీడు,జనవరి 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు నూజివీడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న సంబంధిత శాఖల అధికారులు, పార్టీ నాయకులు సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.



# వీధి కుక్కలతో డేంజర్..!

## జి.కొండూరు, మైలవరం మండలాల్లో వీధి కుక్కలు స్వైర విహారం

- గ్రామాలలో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలు
- కుక్కల దాడిలో గాయపడి ఆస్పత్రి పాలవుతున్నవారెందరో..
- గ్రామాలలో పెరిగిపోతున్న ఎలర్జీ (వైరస్)సోకిన వీధి కుక్కల సంచారం.
- కుక్కల నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు






వీధి కుక్కలతో అపాయమేనంటున్నారు వైద్య నిపుణులు.వీధి కుక్కల బెడద వల్ల ప్రజలు ముఖ్యంగా పిల్లలు బయటకు వెళ్లాలంటే భయప డుతున్నారు.వీధి కుక్కల బారినపడి ప్రతిరోజూ ఎంతో మంది గాయాలతో ఆసుపత్రి పాలవుతు న్నారు.ఈ వీధి కుక్కలతో జనాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ...ఇన్నీ కావు...!గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఏమాత్రం ఆదమరిచి ఉన్నా ఇళ్లలోకి చొరబడుతున్నాయి.కుక్కలు పాదచారుల వెంటపడి కరుస్తున్నాయి.వీటి బారిన పడి ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.ఆరుబయట ఆడుకుంటున్న పిల్లలపై దాడి చేసి గాయపరు స్తున్నాయి.పరిచాయి.రాత్రి వేళల్లో రహదారులపై గుంపులు గుంపులుగా చేరి పాదచారులమీద పడి కరవడం,ద్విచక్ర వాహనాల వెంటబడటం చేస్తున్నాయి. ఒక్కసారిగా కుక్కలు గుంపు వెంటపడే సమయంలో ద్విచక్ర వాహనదారులు భయభ్రాంతులకు గురై ప్రమాదాల బారిన పడు తున్నారు.రాత్రి వేళ వీధులలో ప్రశాంతంగా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.జంతు ప్రేమికులకేం తెలుసు అవి కరిస్తే తెలుస్తుంది ఆ బాదేంటో.... అని బాధితులు వాపోతున్నారు.మరోవైపు గ్రామాలలో ఎలర్జీ (వైరస్)సోకిన వీధి కుక్కల సంచారం ఎక్కువైంది.వీధి కుక్కల బెడద భరించ లేకున్నామని,వీటి నిర్మూలనకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జి.కొండూరు, మైలవరం మండల ప్రజలు కోరుతున్నారు.

**జి.కొండూరు/మైలవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం జి.కొండూరు మండలాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువయ్యింది.గ్రామాలలో ఏ వీధిలో చూసినా కుక్కలు పదుల సంఖ్యలో స్వైర విహారం చేస్తు న్నాయి.వీధి కుక్కలు రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పురవీధులలో వచ్చే పోయే వారిని భయపెడుతూ దాడి చేసి మరీ గాయ పరుస్తు న్నాయి.వీటి బారినపడి తీవ్ర రక్త గాయాలతో బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గ్రామంలో వీధి కుక్కల సమస్యపై ఎన్నిసార్లు అధికారులకు,పాలకులకు మొరపెట్టుకున్నా ఫలితం ఉండటం లేదని గ్రామాలలో ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామాలలో కుక్కల సంతతి రోజురోజుకు పెరిగిపోతోంది.కుక్కలు బారినపడి గాయాలతో చాలా మంది రేబిస్ ఇంజక్షన్లు చేయించుకోవడానికి ఆసుపత్రికి వస్తున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది చెప్పడం విశేషం.కుక్కలు మనుషులపై దాడి చేసి ఎక్కడపడితే అక్కడ శరీరాన్ని గాయ పరుస్తూ కండ ఊడే వరకు వదలడం లేదని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఆరుబయట ఆడుకుంటున్న చిన్నపిల్లలను సైతం వదలడం లేదు.గ్రామాలలో వీధి కుక్కల సమస్య తీవ్రమవు తున్నప్పటికీ అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మరోవైపు మూగజీవాల సంరక్షణ చట్టం కారణం గా వాటి జోలికి వెళ్లడం లేదంటున్నారు.దీంతో ఎక్కడ చూసినా వీధికుక్కలు గుంపులు, గుంపు లుగా కనిపిస్తున్నాయి.జంతు ప్రేమికులకేం తెలుసు అవి కరిస్తే తెలుస్తుంది ఆ బాదేంటో.... అని బాధితులు వాపోతున్నారు.

**జనావాసాల్లో ఎలర్జీ సోకిన కుక్కల సంచారం:** గ్రామాల్లో వీధి కుక్కలకు ఎలర్జీ వచ్చింది. పదుల సంఖ్యలో కుక్కలు ఎలర్జీ బారిన పడ్డాయి.ఇలాంటి కుక్కలకు వెంట్రుకలు ఊడిపోయి ఒళ్లంతా పుండ్లతో వింత ఆకారంతో దర్శనమిస్తున్నాయి.ఎలర్జీ సోకిన కుక్కలు వీధుల్లో స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే కుక్కలు ప్రజలపై దాడులకు తెగబడుతున్న క్రమంలో వాటికి ఉన్న ఎలర్జీ మనుషులకు సోకితే ప్రాణా లకు హాని కలుగుతుందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

**నియోజకవర్గంలో వేల సంఖ్యలో వీధి కుక్కలు సంచారం:** మైలవరం నియోజకవర్గలోని మైలవరం, జి.కొండూరు, రెడ్డి గూడెం,







ఇబ్రహీంపట్నం, విజయవాడరూరల్ మండలాల పరిధిలో 65 గ్రామా లు ఉండగా సుమారు 8 వేలకు పైగా వీధికుక్కలు సంచారిస్తున్నట్లు చేస్తున్నట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇలా ప్రతిరోజూ కుక్కల దాడిలో పదుల సంఖ్యలో ప్రజలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో వీధి కుక్కల సమస్యను తొలగించాలని మైలవరం నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



# రంగారెడ్డి జిల్లా బీసీ ఐక్య వేదిక యూత్ అధ్యక్షునిగా సతీష్ కుమార్ చారి..



**హైదరాబాద్,జనవరి 2 (వార్తాప్రభ) :** నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బిసి కులాల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ పట్టణంతో పాటు ము పై మూడు జిల్లాల కార్యవర్గాలు ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈరోజు సంగారెడ్డి జిల్లా యువజన బీసీ ఐక్యవేదిక అధ్యక్షునిగా సతీష్ కుమార్ చారి నీ యువత అధ్యక్షులుగా నియమించి, నియామక పత్రాన్ని బేరి రామచంద్ర యాదవ్ ఇవ్వడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు సలహాదారు అయిన బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర సోదరీ సోదరీమణులకు ప్రతి ఒక్క బీసీ కులాలకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ బీసీలకు హక్కుల పోరాటంలో పాల్గొనాలని స్వాతంత్ర వచ్చి 79 సంవత్సరాలైనా మనం ఎంతో మనకంత ఆర్థిక విద్య వైద్యం మిగతా అన్నింట న్యాయం జరగలేదు ఈ మధ్యనే జరిగిన సర్పంచ్ల ఎలక్షన్లలో బీసీలు ఐక్యమైతే సత్తా ఏమిటో తెలియజేశారు అందరు ఏకమై అత్యధిక స్థానాలు గెలుచుకోవడం జరిగింది జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి గెలవడం అద్భుతం విశేషం ఇక ముందు కూడా సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆ తర్వాత ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లో కూడా మనం ఎంతోమన మనకంత అని నినాదంతో మన ఓట్లు మనం వేసుకొని సత్తా చాటాలని అధికారం సాధించాలని అందుకొరకు బీసీ బిడ్డలందరూ మహిళలు యువత అనుభవం వాళ్ళు పెద్దలు అందరు కూడా సహకరించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ లింగంపల్లి కన్వీనర్ మనోజ్ ముదిరాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి సంగారెడ్డి యువత అధ్యక్షులు సతీష్ కుమార్ చారి రాష్ట్ర కార్యదర్శి మారుతి పాల్గొని నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్ళ విజయ వంతం చేయండి

## -అధికారుల సమావేశంలో జిల్లాకలెక్టర్ లక్ష్మీశా.....





**పెనుగంచిప్రోలు,జనవరి 2 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు గోపయ్య స్వామి వారు మరియు సహదేవతా మూర్తుల రంగుల మ త్సవం5 తేదీన జరుగ నుంది మరియు ఫిబ్రవరి 1 తేదీన అమ్మ వారి కళ్యాణం మరియు పెద్ద తిరునాళ్ల జరుగ నుంది. కావున ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ లక్ష్మి శ అన్ని శాఖల అధికారులతో అమ్మవారి రంగుల మ త్సవము మరియు పెద్ద తిరునాళ్ళు మ త్సవమును విజయవంతం చేయవలసినదిగా వివిధ శాఖల సిబ్బందికి సూచనలు సలహాలు జారీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి,బి. మహేశ్వరరెడ్డి డీసీపీ లక్ష్మి నారాయణ, ఏసీపీ తిలక్, సీఐ, వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ జి,శ్రీను పీహెచ్ సి డాక్టర్ నాగరాణి , అగ్నిమాపక సిబ్బంది , కార్యనిర్వహక ఇంజనీరు డి. రమా. ఎస్ ఐ అర్జున్ మరియు వివిధల శాఖలఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా, ప్రమాదాల నివారించడంపై అవగాహనా సదస్సు









**మైలవరం,జనవరి 2 (వార్తాప్రభ) :** 37వ రహదారి భద్రతా మాసోత్సవా లలో భాగంగా మైలవరం పట్టణంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా మరియు ప్రమాదాల నివారించడంపై కళాశాలలో వాహనాల డ్రైవర్లకు శుక్రవారం అవగాహనా సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ఎన్ .టి.ఆర్. జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎమ్.డి.అలీ, ఎస్.శివరాం గౌడ్, జి.వి.ఎస్.ఎన్.మూర్తి, మరియు వాసు రోడ్ సేఫ్టీ,ఎన్ జి వొ (NGO) లు ముఖ్య అతిధులు గా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎస్.శివరాం గౌడ్ ప్రసంగిస్తూ 37వ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 01, 2026 నుంచి జనవరి 31 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ప్రయాణంలో అతి వేగం తగ్గించి వెహికల్ నడపాలని, జీబ్రా క్రాసింగ్ దగ్గర పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు.అలాగే వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడప కూడదన్నారు.ఎమ్.డి.అలీ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని ,సీట్ బెల్ట్ ధరించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు.ప్రజలు కూడా బాధ్యతగా మెలిగి రోడ్డుప్రమాదాల బారిన పడకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించా లని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ భాధ్యతగా మెలిగి వాహనాలను నడపడం వలన ఎంతో మంది భవిష్యత్తును కాపాడినవారవుతారని పేర్కొన్నారు. అనంతరం డ్రైవర్లకు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ కో ఆర్డినేటర్ డా.ఎస్.రామిరెడ్డి, కళాశాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఐ డి బి ఐ బ్యాంకు నూజివీడు వారి వితరణ



**నూజివీడు,జనవరి 2 (వార్తాప్రభ) :** నూజివీడు మండలంలోని అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 75 వేల రూపాయిల విలువగల రెండు కంప్యూటర్లు, ఒక ప్రింటర్ ను ఐ డి బి ఐ బ్యాంకు అధికారులు అందించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రదీప్ విజయ్, సిబ్బంది, చంద్రాల బ్యాంక్ మేనేజర్ బంగారు బాబు, అసిస్టెంట్ మేనేజర్ అభిలాష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయని విజయ కుమారి మాట్లాడుతూ బహుకరించిన రెండు కంప్యూటర్స్ విద్యార్థినివిద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. లెక్కలు ఉపాధ్యాయులు నాగేంద్రరావు మాట్లాడుతూ బేసిక్ నాలెడ్జి నేర్చు కొనుటకు పాఠశాల స్థాయిలో కంప్యూటర్స్ అవసరమని విద్యార్థులకు నేర్పిస్తామని బ్యాంకు వారికి హామీ ఇచ్చారు. బ్యాంకు మేనేజర్ ప్రదీప్ విజయ్ మాట్లాడుతూ మీకు ఈ రోజు అన్ని రంగాలలో కంప్యూటర్ పరిజ్ఞానము అవసరమని ఇచ్చిన కంప్యూటర్స్ ఉపయోగించుకొని,పై తరగతులలో కంప్యూటర్లో నిష్ణాతులు కావాలని, మంచి ఉద్యోగాలు పొందాలని కోరారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అన్నవరం విద్యాకుటుంబము తరుపున బ్యాంకు వారికి ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నకేశవరావు, బాబురావు, నాగరాజు, ఫిలోమిన, జయకుమారి, దుర్గా మల్లేశ్వరరావు, జాస్మిన్,శ్రీ మంగలక్ష్మి, వెంకటరమణ,బి వి డి యస్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, కృష్ణ కుమారి, ఫిజికల్ డైరక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంలో శాస్త్రక్తంగా రీసర్వే ప్రారంభించిన వేములపల్లి శ్రీనివాసరావు



**హనుమాన్ జంక్షన్,జనవరి 2 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వేలేరు, రేమల్లె గ్రామాలు మరియు ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం మర్రిబంధం గ్రామానికి సంబంధించిన మూడు గ్రామాల పొలిమేర దేవత దగ్గర మనం ఉన్నాము. ఇది పూర్వం 1956-1957 సంవత్సరాల్లో రీ సర్వే జరిగినప్పుడు వేసిన పొలిమేర రాయి వద్ద మనం ఉన్నాము ఇక్కడ శాస్త్రక్తంగా పసుపు కుంకుమలు పువ్వులు జల్లి కొబ్బరికాయలు కొట్టి రీ సర్వేను రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండల తహసిల్దార్ బి.మురళీ కృష్ణ, మండల సర్వేయర్ తదితర సిబ్బంది తో శుక్రవారం వేలేరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. దానికి అనుగుణంగా సర్వేను ప్రారంభించారు,గతంలో వేసిన పొలిమేర రాళ్లపై సూర్య చంద్రులు చెక్కబడి ఉన్నాయి. వేలేరు గ్రామంలో ఉన్నటువంటి 3,650 ఎకరాల్లో ఉన్నటువంటి భూమిని 16 ఖండాలుగా విభజన చేశారు.మొదటి ఖండంలో ఒకటో సర్వే నెంబర్ వద్ద ప్రారంభించారు.వేలేరు గ్రామంలో జరిగేటటువంటి సర్వేలో సరిహద్దు గ్రామాల పెద్దలను, రైతులను వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకునేందుకు పిలవడం జరిగింది . ఒకటో సర్వే నెంబర్ నుండి 50 వ సర్వే నెంబర్ వరకు ఉన్నటువంటి రైతులు కూడా ఇక్కడ పాల్గొన్నారు. అలాగే మండల సర్వేయర్ తో పాటు వేలేరు గ్రామ సర్వేయర్ , వి అర్ ఓ , వివిధ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. సుమారుగా 70 సంవత్సరాలు క్రితం మనకు రీ సర్వే జరిగింది. స్వాతంత్రం వచ్చిన తర్వాత 1956 – 1957 సంవత్సరాల్లో రీ సర్వే జరిగింది అప్పుడు జరిగినటువంటి సర్వేనే ఈ రోజుకి కూడా ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుంది. అధికారులు సూచనల మేరకు సంబంధిత డాక్యుమెంట్లను సకాలంలో అందించి సర్వేకి సహకరించవలసినదిగా రైతులని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో కాజా సురేష్, అంగడాల సీతారామస్వామి,పాతూరి కొండలరావు, బాణావతుల శ్రీనివాసరావు, మాలావతుల బాల, గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు ,రాచప్రోలు సతీష్, మొవ్వ రమేష్ ,పల్లగాని కిషోర్, ఆవిర్నేని పద్మాకరరావు ,వజ్జా రాము ,యనమదల రంగారావు ,రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వారం రోజుల పాటు సాగు నీటీ సరఫరా బంద్ - డిసిచైర్మన్



**పెనుగంచిప్రోలు, జనవరి 2 (వార్తాప్రభ) :** నందిగామ డీవి ఆర్ బ్రాంచి కాలువకు ఈ నెల 7 వతేది తర్వాత వారం రోజుల పాటు నీటి సరఫరా నిలిపి వేస్తూన్నట్లు కాలువ డీసి చైర్మన్ ఏలూరి గోపాలరావు తెలిపారు. ప్రస్తుతం కాలువకు నీరు అందుతుందని అయితే కొన్ని కారణాల వల్ల 7 తేదీ నుండి సరఫరాను నిలిపి వేస్తున్నారన్నారు. తిరిగి ఈ నెల 15 తేదీ నుంచి యాదావిది గా సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఈ విషయం రైతులు గమనించి సహకరిస్తారని విజ్ఞప్తి చేశారు..

# శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

**తెలంగాణ,జనవరి 2 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188